Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం, జనవరి 26, 2025 | సంపుటి - 20 | సంచిక 117 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

విలేకరులు కావలెను
అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశేష ప్రజాదరణ పొందుతున్న ది క్రైమ్ న్యూస్ దిన పత్రికకు ఉమ్మడి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకర్గాల వారిగా ఆర్‌సీ ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వబడును
రాజకీయ అవగాహన కలిగిన కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
వివరాలకు సంప్రదించండి 6305584064

# సనాతన ధర్మం ఓ మహావట వృక్షం

## దానిని చిన్నచిన్న పొదలతో పోల్చలేం

## యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్

ప్రయాగ్‌రాజ్ : సనాతన ధర్మాన్ని వటవృక్షంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభివర్ణించారు. ఇతర పొదలతో దానిని పోల్చరాదని అన్నారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్‌లో విశ్వ హిందూ పరిషత్ ఏర్పాటు చేసిన సంత్ సమ్మేళన్‌లో ఆయన మాట్లాడుతూ, తీర్మానాలు కార్యరూపంలోకి రావాలంటే ఓర్పు అవసరమని, ఓర్పులేకుంటే ఏమీ సాధించలేమని అన్నారు.



## ఇన్వెస్టిగేషన్ చేసి పారదర్శకతతో

# నేరస్తులకు శిక్ష పడేలా పని చేయాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్
- జూమ్ మీటింగ్ ద్వారా రామగుండం సిపి సమీక్ష









**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** పూర్తి ఆధారాలతో, పారదర్శకతతో ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్తులకు శిక్ష పడేలా పని చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపి, ఎసిపి, సిఐ, పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ అధికారులతో ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా యుఐ కేసులు, గ్రేవ్ యుఐ లాంగ్ పెండిరగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ యుఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పోక్సో కేసుల పరిష్కారం, ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసులు, పెండిరగ్ కేసులపై రామగుండం కమిషనరేట్‌లో సిపి ఎం.శ్రీనివాస్ శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌ల వారిగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని, దాని గురించి డిసిపి, ఎసిపి, సిఐల స్థాయిలో రివ్యూ చేసి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్‌ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్‌ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండిరగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్‌లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని తెలిపారు. నమోద్కైన కేసులకు సంబంధించినటువంటి పెండిరగ్‌లో ఉన్న ఆర్ఎఫ్ఎస్ఎల్, ఎఫ్ఎస్ఎల్, పిఎంఎ, డిఎన్ఎ, మెడికల్ సర్టిఫికెట్స్, ఎస్సీ, ఎస్టీ కేసులలో క్యాస్ట్ సర్టిఫికెట్స్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వచ్చేలాగా చూడాలన్నారు. ప్రాపర్టీ కేసులలో ప్రివెంట్ యాక్షన్ తీసుకోవాలని, పాత నేరస్థులపై నిఘా ఉంచి జైలు నుండి రిలీజ్ అయ్యే వారి కదలికలపై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. కమిషనరేట్ పరిధిలో జరిగిన నేరాల మాదిరిగా ఒకేలా పక్క జిల్లాలో జరిగినవా లేదా అని తెలుసుకోవాలని, నిందితులను పట్టుకున్నారా అనే వివరాలు తెలుసుకోవాలని, ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవాలని, రికవరీ శాతాన్ని పెంచాలని, ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. నేరాల నియంత్రణకు విసిబుల్ పోలీసింగ్, నిరంతర పెట్రోలింగ్‌తో పాటు సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలని, సిసి కెమెరాల ప్రాముఖ్యత, ఉపయోగంపై ప్రజలకు అవగాహన కల్పించి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ప్రతి సబ్ డివిజన్, ప్రధాన పట్టణ పోలీస్ స్టేషన్‌లలో తప్పనిసరిగా డ్రోన్ ఉండాలని, డ్రోన్ సహాయంతో పెట్రోలింగ్ నిర్వహించాలని, పోలీస్ డ్రోన్ పెట్రోలింగ్ ద్వారా ప్రజల రక్షణ, అసాంఘిక కార్యకలాపాలకు నియంత్రణకు ఏరియల్ నిఘా కూడా జరుగుతుందని ప్రజలకు భరోసా కల్పించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, వైట్ కాలర్ నేరాలను, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాల అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. ఈ జూమ్ మీటింగ్‌లో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎసిపి ట్రాఫిక్ నరసింహులు, కమిషనరేట్ పరిధిలోని ఎసిపిలు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సుందర్, ఎఓ శ్రీనివాస్, సిసి ఆర్‌బి ఇన్‌స్పెక్టర్ సతీష్, టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్ అజయ్ బాబు, కృష్ణ, శ్రీధర్, ఐటి అండ్ కమ్యూనికేషన్ ఇన్‌స్పెక్టర్ రాంప్రసాద్, ఆర్ఐలు దామోదర్, వామన మూర్తి, శ్రీనివాస్, సిసి హరీష్ తదితరులున్నారు.

# పట్టభద్రులకు ఓటు అనేది వజ్రాయుధం

## ఆలోచించి ఓటు వేసి గెలిపించండి మార్పు చేసి చూపిస్తా...

### - పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు





**కరీంనగర్ టౌన్, జనవరి24(ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా కరీంనగర్ లోని ప్రైవేట్ పాఠశాలలు జూనియర్ కళాశాలలో యాజమాన్యం మరియు పట్టభద్రులతో సమావేశమై వారి మద్దతు కోరిన పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు అరచేతిలో వైకుంఠం చూపెడు తున్నారని ప్రజలకు అక్కరకు రాని హామీలను ఇచ్చి మరింత సోమరి పోతుల్లో తయారు చేస్తున్నారని ఈరోజు గ్రామాలలో పెద్ద ఎత్తున యువత డిగ్రీలు పీజీలు చేసి ఖాళీగా ఉంటున్నారని వారికి సరైన రిసోర్స్మెంట్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏ ప్రభుత్వాలు ఏ శాసనమండలిలో గెలుపొందిన అభ్యర్థులు వారికి చేసింది ఏమీ లేదని తనను పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని తనని అధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రతి మండలంకు రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసి పట్టభద్రులకు యువతకు మంచి మార్గ నిర్దేశం చేసేలా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా ఇప్పుడున్న విద్యావ్యవస్థ కుంటునపడి ఉన్నదని లక్షలలో ఫియర్ నెంబర్ రాక డిగ్రీ కళాశాల మూతపడడంతో యువత చేసేదేమీ లేక నిడదరులు పడుతున్నారని ఇది ఏనాటికైనా మన రాష్ట్రానికి దేశానికి సరైనది కాదని అన్నారు యువతను సరైన మార్గంలో నడిపించడానికి ప్రతి మండల జిల్లా కేంద్రాల్లో లైబ్రరీలను బలోపేతం చేస్తానని రిసోర్స్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి వారికి వివిధ రంగాల్లో శిక్షణ నేర్పించి ఉద్యోగ కల్పన ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.

## అడ్డగోలు హామీలిచ్చిందే కాక గ్రామసభలతో మరోసారి మోసం: గుర్రాల వెంకట్ రెడ్డి

**మానకొండూర్(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో బిజెపి మండలాధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే అడ్డగోలు హామీలిచ్చి మోసం చేసిందే కాక స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండగా గ్రామసభలతో ప్రజలను మరోసారి మోసంచేసే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని,ఇక ప్రజలు కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు.మాజీ మండలాధ్యక్షుడు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ...... గ్రామానికి 200 నుంచి 500 ఇండ్లకు సంభందించిన లబ్ధిదారుల లిస్టు ప్రకటించి గారడి చేస్తూ ప్రభుత్వం ఎంతమందికి ఇండ్లు ఇస్తుందో స్పష్టం చేయాలని, ఆత్మీయ భరోసాను ఎలాంటి షరతులు లేకుండా భూమిలేని నిరుపేదలందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వుషకోయిల రమేష్, శీలం కుమార్ యాదవ్, పోచంపల్లి శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గాడిచర్ల భూమయ్య పాల్గొన్నారు.



## తండ్రిని కోల్పోయిన చిన్నారులకు అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్



**మహాదేవపూర్ జనవరి 25 (ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని దుబ్బగూడెం లో నిరుపేద కుటుంబానికి చెందిన అట్టెం రఘుపతి మేస్త్రి పని చేస్తూ భార్య పిల్లల్ని పోషించుకునేవాడు గత కొన్ని నెలల నుండి అనారోగ్య సమస్యతో మూడు రోజుల క్రితం చనిపోవడం జరిగింది అతనికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు వారి నిరుపేద కుటుంబ పరిస్థితి గురించి తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి 3000, వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి సొంత అన్నలాగా అండగా ఉంటానని ఆ ఇద్దరి పిల్లల చదువులకు సహాయక సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు అలాగే ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ అధ్యక్షులు సంబరాతి పోషణ యూత్ ఇన్చార్జ్ చింతకింది రాజు, బల్ల సంపత్, నేన్నెల రాకేష్ అట్టెం రాజేందర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద ఆశయ సాధనకు కృషి



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో(ది క్రైమ్ న్యూస్):** స్వామి వివేకానంద ఆశయ సాధనకు కృషి చేస్తూ ఆ యువకులు ఆదర్శంగా నిలిచారు. ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ జిల్లా మల్కాపూర్ గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహావిష్కరణ మహొత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తదాయకులు, మార్గదర్శకులు స్వామీ వివేకానంద అని, వివేకానందుని జీవితం తాను సూచించిన మార్గం ప్రతిదీ దేశ సైతం కోసమేనని అన్నారు. స్వామి వివేకానంద బోధనలు నేటికీ యువతలో దేశభక్తిని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా ఉంటాయని అన్నారు. ప్రపంచ దేశాలు కూడా స్వామి వివేకానంద బోధనల పట్ల ఆకర్షితులయ్యారని అన్నారు. స్వామి వివేకానంద అంటే పేరు కాదని, ఈ దేశ ఆధ్యాత్మికత, యువతలోని ఆత్మస్థైర్యాన్ని వెలిగే తీసే ఒక మార్గం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యువజన సంఘం యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కొక్కు భరత్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, యువకులు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శతాధిక (మేదరి) రాములు మృతి తీరని లోటు

### - మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 25:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామ శతాధిక వృద్ధ శిఖామణి యనమనగాండ్ల (మేదరి) రాములు (106) ఇక లేరని తెలియడం బాధకరం అని ఉమ్మడి కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి సుమారు 7.30 గంటలకు కాలం చేశారు అన్న విషయాన్ని తెలుసుకొని మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి వెళ్లి నివాళులు అర్పించి కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. శనివారం మధ్యాహ్నం వారిఅంత్యక్రియలు కల్వచర్ల గ్రామంలో జరగనున్నాయని ఊరిలో వారి సేవలు అమోఘమని పేర్కొన్నారు. వారి జీవితం నుండి చాలా నేర్చుకోవలసిన విషయాలు చాలా ఉన్నాయని వారికి దేవుని పట్ల భక్తి భావం, రామాయణ, మహాభారత, భాగవతం, సంబంధించిన విషయాలలో, మన సంప్రదాయాల విషయంలో, జానపద పాటలలో వారికున్న జ్ఞానం అమోఘం. వారి జీవితం అందరికీ ఆదర్శం గా నిలిచారు. వారి కుటుంబానికి ఆయన లోటు ఎవరు తీర్చలేరని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్పూర్తిగా కోరుకుంటూ భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని మనస్పూర్తిగా కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి ప్రార్థిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో బుస బాపన్న,బర్ల కనకయ్య తదితరులు ఉన్నారు.

## మహిళా కాంగ్రెస్ కమిటీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా దూల జ్యోతి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లికి చెందిన దూల జ్యోతిని కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు సునితారావు ఉత్తర్వులు జారీ చేయగా శనివారం ఎల్ఎండిలోని నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నియామక పత్రాన్ని జ్యోతికి అందజేశారు. ఆర్గనైజింగ్ సెక్రటరీగా తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకి, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నకి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమణారెడ్డికి, పార్టీ నాయకులందరికీ దూల జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు.

Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

ఆదివారం, జనవరి 26, 2025 | సంపుటి - 20 | సంచిక 117 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




## నిగ నీడలో దేశరాజధాని

- కట్టుదిట్టంగా పరేడ్ పరిసరాలు
- 15000 మంది పోలీసుల మోహరింపు..
- 70 కంపెనీల పారామిలటరీ బలగాలు

5



## ముంబై ఉగ్రదాడుల నిందితుడి అప్పగింతకు అమెరికా సుప్రీం ఓకే



న్యూఢిల్లీ : 2008 నవంబర్ 26న జరిగిన ముంబైపై దాడి యావత్ భారతదేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. దాడి భయంతో ఎక్కడికక్కడ ప్రజలు భయాందోళనకు గురయ్యారు. 166 మందిని బలిగొన్న భయానక దృశ్యాన్ని నేటికీ ఆ దాడిలో బాధిత కుటుంబాలు మరిచిపోలేకపోతున్నాయి. నాటి ఈ ఘటనలో దోషిగా తేలిన పాకిస్థాన్ సంతతికి చెందిన ఉగ్రవాది తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొచ్చేందుకు చేస్తోన్న ప్రయత్నం ఎట్టకేలకు ఫలించింది. రాణాను భారత్‌కు అప్పగించేందుకు అమెరికా సుప్రీంకోర్టు సమ్మతించింది. 5

## నేటి నుంచే 4 పథకాలకు శ్రీకారం

### గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక

- అర్హుల్లో ఒక్కరికి అన్యాయం జరగొద్దు..అనర్హులకు చోటు దక్కొద్దు
- పథకాల అమలుపై అధికారులు, మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష
- గ్రామానికో అధికారి చొప్పున పథకాల అమలుకు ఆదేశాలు



హైదరాబాద్ : గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించ నున్నట్లు చెప్పారు. ఇంటి గ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్ధిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగ వద్దని సూచించారు. అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై మిగతా 5లో



## కేస్లాపూర్‌లో నాగోబా జాతర సందడి

- భక్తుల రాకతో కేస్లాపూర్ కిటకిట
- గంగాజలంతో వచ్చిన మెస్రం వంశీయులు
- భారీగా ఏర్పాట్లు చేసిన జిల్లా అధికార యంత్రాంగం



ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లో నాగోబా జాతర సందడి నెలకొంది. ఏటా నిర్వహించే ఈ జాతరకు వేలాదిగా గిరిజనులు తరలివస్తారు. జాతరకు పొరుగున ఉన్న మహారాష్ట్రతో సహా సుదూర ప్రాంతాల నుండి ఉన్నతాధికారులు, ఆదివాసీ మెస్రం వంశీయులు, తదితర భక్తులు ఈ జాతరకు తరలివస్తారు. ఈ నెల 28న రాత్రి మహాపూజ, 31న ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుంది. ఇందుకోసం జిల్లా యంత్రాంగం పక్కగా ఏర్పాట్లు చేసింది. జాతర ఏర్పాట్లపై అధికారులు పనులు పూర్తి చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేలా ముందస్తుగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా నాగోబా జాతరకు సంబంధించిన పరిసర ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు. మర్రిచెట్టు ప్రాంతం, కోనేరు, గోవాడ్, తై బజార్, స్టాల్స్, దేవాలయ ప్రాంతం 5లో

## ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఊరుకునేది లేదు

- కేంద్రం నిధులిస్తోంది..మోడీ ఫోటో పెట్టాల్సిందే
- రేషన్ కార్డులపైనా ప్రధాని ఫోటో ఉండాల్సిందే
- లేకుంటే ఉచిత రేషన్ పంపిణీని ఆపేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక



కరీంనగర్ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకు 'ఇందిరమ్మ' పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ఫొటోలు పెడితే రేషన్ కార్డులు ఇవ్వబోమన్నారు. తామే ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మాజీ సీఎం కేసీఆర్ మీద ఆయన విమర్శలు గుప్పించారు. కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రధాని మోదీ ఫొటో ముద్రించాల్సిందేనని అన్నారు. రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో పెట్టకపోతే ఉచిత బియ్యం ఎందుకివ్వాలని ప్రశ్నించారు. ప్రధాని ఫొటో పెట్టకపోతే పేదలకు కేంద్రమే నేరుగా ఉచిత బియ్యం అందించే అంశంపై ఆలోచన చేస్తామన్నారు. మిగతా 5లో



## కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

### కరీంనగర్ మేయర్ సునీల్‌రావు రాజీనామా బండి సంజయ్ సమక్షంలో బీజేపీలోకి

కరీంనగర్ : కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కి బిగ్‌షాక్ తగిలింది. బీఆర్ఎస్‌కి కరీంనగర్ మేయర్ సునీల్‌రావు రాజీనామా చేశారు. శనివారం బీజేపీలో చేరనున్నారు మేయర్ సునీల్‌రావు. మేయర్‌తోపాటు మరో 10మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు సైతం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. బండి సంజయ్ సమక్షంలో వీళ్లంతా బీజేపీ గూటికి చేరబోతున్నారు. బీఆర్ఎస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు కరీంనగర్ మేయర్ సునీల్‌రావు. అవినీతిని భరించలేకే పార్టీ వీడుతున్నట్టు చెప్పారు. రివర్ ఫ్రంట్, స్మార్ట్ సిటీ.. ఇతర పనుల్లో అవినీతి జరిగిందని..ఆ అవినీతి నేత పేరును త్వరలోనే వెల్లడిస్తానన్నారు. బీఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా తన చేతిలో ఉందంటోన్న సునీల్‌రావు.. అవసరం వచ్చినప్పుడు గుట్టు విప్పుతానని టీవీ9తో చెప్పారు. మిగతా 5లో

### ప్రతి అవినీతి వెనకగా గంగుల హస్తం

- ఆయన ఏనాడూ అభివృద్ధి గురించి పట్టించుకోలేదు
- కరీంనగర్ మేయర్ సునీల్ రావు సంచలన వ్యాఖ్యలు





## కెసిఆర్ సోదరి సకలమ్మ మృతి

### నివాళి అర్పించిన కెసిఆర్ తదితరులు

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోదరి చీటి సకలమ్మ (82) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. శనివారం ఉదయం మునిరాబాద్‌లోని ఆమె నివాసానికి చేరుకున్న కేసీఆర్.. సోదరి పార్థివదేహానికి నివాళులర్పించారు.

## ఢిల్లీలో పాగాకు బిజెపి యత్నాలు


- వరుసగా మేనిఫెస్టోలు విడుదల
- మూడో మేనిఫెస్టో విడుదల చేసిన అమిత్ షా

5

న్యూఢిల్లీ : ఢిల్లీలో గెలుపే లక్ష్యంగా బిజెపి హామీలు గుప్పిస్తోంది. వరుసగా మేనిఫెస్టోలను విడుదల చేస్తోంది. ఇప్పటికే రెండు మేనిఫెస్టోలు విడుదల చేసిన బిజెపి తాజాగా మూడో మేనిఫెస్టోను విడుదల చేసింది. వచ్చే నెల 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా మూడో మ్యానిఫెస్టోని విడుదల చేశారు.







# సంపాదకీయం

## ప్రహసనంగా ఓటర్ల దినోత్సవం!

ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవం ఓ ప్రహసనంగా సాగుతోంది. దేశ ఓటర్లలో చైతన్యం కలిగించడంలో.. పక్కాగా ఆధార్ తరహాలో ఓటరు కార్డు అందించడంలో... కచ్చితంగా పౌరులంతా ఓట్లు వేసేలా చర్యలు తీసుకోవడంలో..ఎన్నికల సంఘం విఫలం అవుతూనే ఉంది. ఒక్క శేషన్ కాలంలో తప్ప ఎప్పుడు కూడా ఎన్నికల సంఘం పటిష్టంగా పనిచేయలేకపోయింది. ఎన్నికల సంఘం ఉందన్న బయం లేకుండా పోయింది. ఓట్లు నమోదు చేసుకోవడం మొదలు, ఓట్లను నిలబెట్టుకోవడం, అడ్రస్ మార్పించుకోవడం వంటివన్నీ ఓ ప్రహసనంగా మారాయి. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రభుత్వం ఏర్పడడానికి ఓటే ఆయుధం. కానీ ఆ ఓటు బలంగా, నిర్భయంగా వేయగలిగేలా చర్యలు తీసుకోవడం లేదు. ఎన్నికల్లో 40,50 శాతం మించి ఓట్లు నమోదు కావడం లేదు. ఓటేయకున్నా ఫర్వాలేదన్న వాదన బలపడి పోయింది. ఓటేయకుంటే క్రమశిక్షణా చర్యలు లేవు. దేశంలో పక్కాగా ఓటు నమోదు..పక్కాగా ఓటరు కార్డు, ఓటేయకపోతే చర్యలు వంటివి ఉండాల్సిందే. అప్పుడే జాతీయ ఓటరు దినోత్సవానికి అర్థం ఉంటుంది. జాతీయ ఓటర్ల దినోత్సవాన్న ఏటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘనంగా నిర్వహిస్తున్నాయి. ప్రతి ఏటా జనవరి 25న భారతదేశం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటోంది. 1950లో భారత ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ కేంద్రం ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తోంది. ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేందుకు 2011 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు పోత్సహించేలా ఏటా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది 'నైథింగ్ లైక్ ఓట్.. ఐ ఓట్ ఫర్ ష్యూర్' థీమ్‌తో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అయితే ఓటేయకుండా ఉంటున్న వారిలో అత్యధిక శాతం యువతే అని గుర్తించాలి. దేశంలో యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా ప్రోత్సహించేందుకు 2011లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రవేశపెట్టారు. చాలా మంది అర్హత గల యువత ఓటర్లుగా నమోదు చేసుకోవడం లేదని అప్పటి కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. ఈ సమస్యను అధిగమించేందుకు చొరవ చూపింది. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని అప్పటి ప్రభుత్వం.. యువతను ఓటర్లుగా నమోదు చేయించడం, వారికి ఓటర్ గుర్తింపు కార్డులు మంజూరు చేయడంపై దృష్టి పెట్టింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం అమలు లోకి వచ్చిన రోజును ఒక ప్రత్యేక దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించింది. దానికి జాతీయ ఓటర్ల దినోత్సవంగా నామకరణం చేసింది. అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 25న వేడుకగా ఈరోజును క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. అయితే ప్రజల్లో నిర్లిప్తతత, రాజకీయాల ప్రమేయం వంటివన్నీ దీనిని నీరుగారుస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం. అందు కోసం ఈ రోజున వారికి ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, 18సంవత్సరాలు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయిస్తుంటారు. అలాగే ఎన్నికల పక్రియలో వారంతా చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం ఓటర్ల దినోత్సవ ప్రధాన లక్ష్యం. మొదటిసారి ఓటర్‌గా నమోదు చేసుకునే వారికి సహాయం చేయడం, నూతన ఓటర్ గుర్తింపు కార్డులు అందించడం వంటి పనులు అధికారులు చేస్తుంటారు. అలాగే ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేలా బహిరంగ ర్యాలీలు, చర్చలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఓటింగ్ పక్రియ, ఓటు ప్రభావం గురించి అవగాహన కల్పించే ప్రచారాలు చేస్తున్నారు. అలాగే అక్షరాస్యతను ప్రోత్సహించడంలోనూ జాతీయ ఓటర్ల దినోత్సవం కీలక పాత్ర పోషిస్తోంది. 'ప్రతి ఓటు లెక్కించబడుతుంది. మీ స్వంత ప్రజాస్వామ్యంలో ప్రేక్షకుడిగా ఉండకండి. మీ ఓటు హక్కును వినియోగించుకోండని జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బుల్లెట్ కన్నా బ్యాలెట్ బలమైనది. 'ఓటు విలువైనది. ఇది అత్యంత పవిత్రమైనది. ప్రజాస్వామ్యంలో మనకు ఉన్న అత్యంత శక్తివంతమైన సాధనం ఓటు అన్న విషయాన్ని ఏటేటా గుర్తు చేస్తున్నా..భారతీయ ఓటర్లలో నిర్లిప్తత తొలగించలేకపోతున్నాం. ఓ మంచి నేతను ఎన్నుకో వాలంటే ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటిది. అందుకే ప్రజలు కూడా ఓటు విలువ తెలుసుకోవాలి. లేకుంటే ఎవరో కొందరు ఎన్నికవుతూ..మనమీద స్వారీ చేస్తుంటారు. మనం ఓటు వేయ కున్నా పాలకులుగా ఉంటారు. ఇదిలావుంటే ఎన్నికల సంఘం అధికార పార్టీకి కీలుబొమ్మగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల సంఘం పనితీరుపై భాజపా, కాంగ్రెస్‌ల మధ్య పోస్టల వార్ నడిచింది. ఈసీపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించగా.. కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేశారు. నిజానికి ఎవరు అధికారంలో ఉన్నా ఇసి పనిచేసుకునేలా చేయడం లేదు. వేలుపెట్టడం ఎక్కువైంది. జాతీయ ఓటర్ల దినోత్సవం అనేది శక్తిమంతమైన మన ప్రజాస్వామ్యానికి గుర్తు. ఇది ప్రతి పౌరుడికి తన ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశాన్ని కల్పిస్తుంది. మన భవిష్యత్తుకు ఇది ఎంతో ప్రాముఖ్యమైనది. ఈ విషయంలో ఎన్నికల సంఘం పనితీరును మెరుగు పర్చుకుని స్వతంత్రంగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయి. పోలింగ్ పక్రియను ఆధునికీకరించడంతో పాటు ప్రజలు స్వేచ్ఛగా ఓటేసేలా, ఓటు నమోదును పద్దతిగా చేసేలా ప్రక్రియను బలోపేతం చేసేందుకు ఈసీ కృషి చేయాల్సి ఉంది. అయితే గత పదేళ్లుగా భారత ఎన్నికల సంఘం పనితీరు క్షీణించిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఎవరెన్ని విమర్శలు చేసినా... మన ఎన్నికల పక్రియ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకొని, ఆదర్శంగా నిలిచిందనే చెప్పాలి. ప్రతి పౌరుడికి ఓటుహక్కు అనేది పట్టణస్థాయి నుంచి అట్టడుగు స్థాయి వరకు విస్తరించింది. మన ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి మన సంస్థల స్వతంత్రతను కాపాడుకోవడం ముఖ్యం. అందుకు మరింతగా ఇసి బలోపేతం కావాల్సిన అవసరం ఉంది.

## విజయసాయిరెడ్డి రాజీనామాను ఆమోదించిన రాజ్యసభ చైర్మన్



### వెన్నుపోటు రాజకీయాలు నాకు తెలియవు

### జగన్‌తోనే మాట్లాడకే నిర్ణయం తీసుకున్నా : విజయసాయిరెడ్డి

న్యూఢిల్లీ : రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌కు విజయసాయిరెడ్డి తన రాజీనామా పత్రం సమర్పించారు. వ్యక్తిగత కారణాలతో రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు విజయసాయిరెడ్డి శుక్రవారం సంచలన ప్రకటన చేశారు. చెప్పినట్లుగానే శనివారం నాడు రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయగా, తన రాజీనామాను ఉపరాష్ట్రపతి వెంటనే ఆమోదించారని విజయసాయిరెడ్డి తెలిపారు. అనంతరం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. లండన్ పర్యటనలో ఉన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో ఫోన్లో మాట్లాడిన తరువాతే ఈ నిర్ణయం తీసుకున్నాను. వెన్నుపోటు వ్యాపారాలు, వెన్నుపోటు రాజకీయాలు నాకు తెలియవు. రాజకీయాల నుంచి కేసుల నుంచి ఎందుకు తప్పిస్తారు. నేను అబద్ధం చెప్పడం లేదు. నా మీద ఎలాంటి ఒత్తిడి లేదు. ఏదైనా ఉంటే ధైర్యంగా ఎదుర్కొనే తత్వం నాది. కేసులకో, ఎవరికో భయపడే వ్యక్తిని కాదు. భయమనేది నా బ్లడ్ లోనే లేదు. పదవికి న్యాయం చేయడం లేదని భావించి రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నాను. ఎవరికైనా దమ్ముంటే నేను డబ్బులు తీసుకుని రాజీనామా చేసినట్లు నిరూపించండి' అని విజయసాయిరెడ్డి సవాల్ విసిరారు. మా వియ్యకుండు నా క్లాస్ మేట్. తరువాత నేను ఛార్టెడ్ అకౌంటెంట్ అయ్యాను. ఆయన వ్యాపారంలోకి వెళ్లారు. నా కూతుర్ని ఆయన కొడుకుకు సంబంధం చేసుకున్నప్పుడే మరోసారి కలిశాను. వాళ్లకు ఏ వ్యాపారాలు ఉన్నాయో నాకు పూర్తిగా తెలియదు. నేను నిరంతరం నా పనులు, రాజకీయాలపై మాత్రమే ఫోకస్ చేశా. కేవీ రావుతో ఎలాంటి వ్యాపార సంబంధాలు లేవు. కాకినాడ పోర్ట్ విషయంలో నాకు ఏ సంబంధం లేదు. కానీ నన్ను ఏ2గా చేర్చారు. విక్రాంత్ రెడ్డిని కేవీ రావు వద్దకు పంపింది నేనే అనేది నిజం కాదు. రాజకీయాల నుంచి తప్పుకుంటే నేను బలహీనుడ్ని అవుతాను. నాకు ఏ ప్రయోజనం ఉంటుందో మీరే చెప్పండి (మీడియాకు విజయసాయిరెడ్డి ప్రశ్న). ఓ పార్టీలో జనరల్ సెక్రటరీగా, అటు రాజ్యసభ సభ్యుడిగా న్యాయం చేయలేకపోతున్నాను. ఆ స్థానంలో మెరుగైన వ్యక్తి రావాలని భావించి వ్యక్తిగత కారణాలతోనే రాజీనామా చేశా. ప్రస్తుతానికి రాజ్యసభ సభ్యత్వానికే రాజీనామా చేశా. వైసీపీ సభ్యుడిగా త్వరలో రాజీనామా చేస్తాను. నా రాజీనామా కూటమికే ప్రయోజనం చేకూరుస్తుంది. ఏ పదవులు ఆశించిగానీ, ప్రయోజనం కోసమో, కేసుల మాఫీ కోసమో రాజీనామా అనేది నిజం కాదు. ఓ మహిళ గురించి తనతో సంబంధం ఉందని దుష్ప్రచారం చేస్తే న్యాయపోరాటం చేశా. తప్పుడు వార్తలు ప్రచారం చేయొద్దు. బీజేపీలో ఎంపీ కావడం, గవర్నర్ పదవి ఆశించడం లాంటి ఉద్దేశంతో రాజీనామా చేయలేదు. విదేశాల్లో పర్యటించా, ఎన్నో విషయాలు నేర్చుకున్నా. విజయసాయిరెడ్డి విశాఖపట్నం దోచేశాడని ప్రచారం జరిగింది. మంచి పౌండ్, ప్రాస ఉందని బాగా ప్రచారం చేశారు. కూతురు, అల్లుడు వాళ్లకు బాగానే ఆస్తులున్నాయి. వారి వ్యాపారాలతో నాకు లింక్ పెడితే చేసేదేం లేదు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు మరోసారి చెబుతున్న. వైసీపీ 2019లో 151 సీట్లు నెగ్గింది, 2024లో 40 శాతం ఓటింగ్ సాధించింది. అత్యంత ప్రజాధరణ కలిగిన నేత జగన్. నాలాంటి వాళ్లు 1000 మంది పార్టీని వీడినా జగన్ కు ఎలాంటి నష్టం లేదని' విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.

## పూణేలో వణికిస్తున్న అరుదైన వ్యాధి

### పెరుగుతున్న కేసుల సంఖ్య

ముంబై : మహారాష్ట్రలోని పూణేలో అరుదైన వ్యాధి కలకలం రేపుతోంది. గులియన్ బారే సింద్రోమ్ అనే నాడీ సంబంధిత వ్యాధి విజృంభిస్తోంది. ఈ వ్యాధి బారినపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఒక్క పూణేలోనే దాదాపు 73 మంది ఈ ప్రమాదకరమైన మెదడు వ్యాధి బారిన పడ్డారని సమాచారం..వీరిలో 47 మంది పురుషులు, 26 మంది స్త్రీలు ఉన్నారు. 14 మందిని వెంటిలేటర్లపై ఉంచినట్లు రాష్ట్ర ఆరోగ్య అధికారులు తెలిపారు. వ్యాధి ఒక్కసారిగా పెరగడానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రయత్నిస్తోంది. మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో ఆరోగ్యశాఖ అధికారులు ఇంటింటికీ వెళ్లి వ్యాధి సోకిన వారిని గుర్తిస్తున్నారు. ముందస్తుగానే ప్రజల్లో అవగాహన కలిపిస్తోంది. ఇంతకీ గులియన్ బారే సింద్రోమ్ ఎలా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయనేది ఇక్కడ తెలుసుకుందాం..గులియన్ బారే సింద్రోమ్ కండరాల కదలికను నియంత్రించే నరాలను ప్రభావితం చేస్తుంది. ఇది కండరాల బలహీనత, కాళ్లు ,లేదా చేతుల్లో సంచలనాన్ని కోల్పోయేలా చేస్తుంది. మింగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా మారుతుంది. ముఖ్యంగా రోగనిరోధక వ్యవస్థ, నాడీ వ్యవస్థపై దాడి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే, ఈ వ్యాధి లక్షణాలు పరిశీలించినట్టయితే, కాళ్లు , చేతుల్లో బలహీనత మొదలువుతుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందికి దారి తీస్తుందని చెబుతున్నారు. ఇది సాధారణంగా సంక్రమణ తర్వాత అభివృద్ధి చెందుతుందని వివరించారు. అయితే, ఈ కేసులు ప్రపంచ వ్యాప్తంగా నమోదవుతున్నాయని తెలిసింది. .కానీ ఒకే సారి పూణెలో కేసుల సంఖ్య పెరగడంతో అక్కడి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ కేసులలో ఎక్కువగా నగరంలోని సింహగర్ రోడ్ ప్రాంతంలో కనుగొన్నారు. అయితే, ఈ వ్యాధి ఒక వ్యక్తి నుండి మరొకరికి సోకదని చెబుతున్నారు.. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదు. ఇది కొత్తగా నిర్ధారణ అయిన వ్యాధి కాదు, దీని గురించి భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు సూచించారు. అయితే, ఈ వ్యాధికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియదని కూడా చెప్పారు. పూణే మునిసిపల్ కార్పొరేషన్ ఆరోగ్య విభాగం బాధిత రోగుల నుండి సేకరించిన నమూనాలను పరీక్ష కోసం పంపింది.

## వ్యాపారులు చేస్తున్నప్పుడు ఐటీ దాడులు సహజమే

### దాడులపై అబద్ధపు ప్రచారాలు మాత్రం చేయకండి

### కార్యాలయాల్లో రూ.20లక్షల లోపే నగదు : దిల్‌రాజ్

హైదరాబాద్ : టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో, ఆఫీసుల్లో నాలుగు రోజుల పాటు ఐటీ రెయిడ్స్ జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడులపై నిర్మాత దిల్ రాజు శనివారం మీడియాతో మాట్లాడారు. వ్యాపారాలు చేస్తున్నప్పుడు ఐటీ రెయిడ్స్ జరగడం సాధారణమేనని వివరణ ఇచ్చారు. తనతో పాటు సినీ, వ్యాపార ప్రముఖులపైనా సోదాలు జరిగాయని దిల్ రాజు గుర్తుచేశారు. తమ సంస్థలపై 18 ఏళ్ల తర్వాత ఇప్పుడు రెయిడ్స్ జరిగాయని వివరించారు. ఆదాయపన్ను శాఖ వారు రొటీన్ గా రెయిడ్స్ జరుపుతుంటారని చెప్పారు. తమ సంస్థలకు సంబంధించిన అకౌంట్స్ బుక్స్ చూసి ఐటీ అధికారులే ఆశ్చర్యపోయారని, అకౌంట్స్ అన్నీ క్లియర్ గా ఉన్నాయని చెప్పారన్నారు. అధికారులు వచ్చినపుడు తన ఇంట్లో, ఆఫీసుల్లో మొత్తం రూ.20 లక్షల లోపు నగదు ఉందని చెప్పారు. ఐటీ దాడులు జరుగుతున్నపుడు ఇంట్లో నుంచి ఎవరినీ బయటకు వెళ్లనివ్వరని గుర్తుచేశారు. తన నివాసంపై, ఆఫీసులో జరిగిన ఐటీ దాడుల విషయంలో పుకార్లు ప్రచారం చేయొద్దని మీడియాకు దిల్ రాజు విజ్ఞప్తి చేశారు. ఐటీ దాడులతో తన తల్లికి గుండెపోటు వచ్చిందని ప్రచారం జరిగిందని మీడియాలో ప్రసారం చేశారని విమర్శించారు. తన తల్లి వయసు 81 ఏళ్లని, ఈ నెల 19న (ఐటీ సోదాలు జరుగుతున్న రోజు) ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ కారణంగా అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకుని ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో మరో మలుపు

### త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాప్

హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. 2023 నవంబర్ నుంచి 15 రోజుల పాటు ఆయన ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో గవర్నర్ పీఏ నర్సింహ స్టేట్మెంట్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు రికార్డు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని ఇంద్రసేనారెడ్డి ఇప్పటికే చెప్పిన విషయం తెలిసిందే. దర్యాప్తులో భాగంగా ఆయన పీఏ స్టేట్మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు.ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాల నేతలే టార్గెగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని, ఇందులో నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు కీలకంగా వ్యవహరించారని మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావు విచారణలో గుట్టు బయట పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభాకర్?రావును ఈ కేసులో ప్రధాన నిందితుడి(ఏ1)గా పోలీసులు చేర్చారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిన విధానాన్ని విచారణలో దర్యాప్తు అధికారులకు ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న వెల్లడించారు. నాడు ఇంటెలిజెన్స్ చీఫ్?గా ఉన్న ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు ఒప్పుకున్నారు. నాటి ప్రభుత్వ పెద్దలు, ప్రభాకర్ రావు నుంచి అందిన ఫోన్? నంబర్ల ఆధారంగా ట్యాపింగ్ చేసేవాళ్లమని తెలిపారు. వందల సంఖ్యలో ఫోన్ నంబర్స్ అందేవని చెప్పారు. అప్పటి ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఇండ్ల పరిసరాల్లో ట్యాపింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ప్రభాకర్‌రావుకు అందించేవాళ్లమని తెలిపారు. అసెంబ్లీ ఫలితాలు వెలువడిన వెంటనే ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు ట్యాపింగ్ డివైజ్?లు, హార్డ్ డిస్క్?లను ధ్వంసం చేసినట్లు ఈ ముగ్గురూ విచారణలో అంగీకరించినట్టు పోలీసులు ఇప్పటికే పేర్కొన్నారు.

## గణతంత్ర వేడుకులకు రానున్న ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో


న్యూఢిల్లీ : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచంలోనే అత్యధిక ముస్లిం జనాభా కలిగిన ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో భారత్‌కు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఇందు కోసం ఆయన ఇప్పటికే భారత్ విచ్చేశారు. ఆయనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఘన స్వాగతం పలికారు. భారత్ ప్రతిపాదన కారణంగానే సుబియాంటో పాకిస్థాన్ పర్యటనను రద్దు చేసుకున్నారు. అయితే తొలిసారిగా ఇండోనేషియా ఆర్మీకి చెందిన బృందం కూడా ఈ వేడుకలో కవాతు చేయనుంది.భారత పర్యటనలో భాగంగా సుబియాంటో ఇండియాతో ఇంధన భద్రత, ఆరోగ్య భద్రత, రక్షణ రంగంతో సహా పలు అంశాలపై ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. మరోవైపు ఆదివారం(జనవరి 26) జరగబోయే 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశ రాజధాని ఢిల్లీ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. వేడుకలను సజావుగా నిర్వహించేలా ఎర్రకోట చుట్టూ వెయ్యికి పైగా సీసీటీవీ కెమెరాలు, నగర ప్రజల అవసరార్థం అంతటా 35 హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశారు. నగరం చుట్టూ దాదాపు 15వెల మంది పోలీసులు మోహరించారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రోబోవో సుబియాంటో భారత పర్యటనపై గతంలోనే ఉత్కంఠ నెలకొంది. ప్రోబోవో సుబియాంటో భారత్‌లో పర్యటించిన తర్వాత పాకిస్థాన్ వెళ్లాలనుకున్నారు. ఈ కారణంగా, భారతదేశం ముఖ్య అతిథి పేరును ప్రకటించడంలో ఆలస్యం చేసింది. ప్రోబోవో సుబియాంటో తన భారత పర్యటన తర్వాత నేరుగా పాకిస్థాన్‌కు వెళ్లాలని అనుకున్నారు. అందుకు భారత్ దౌత్య నీతి ప్రదర్శించడంతో సుబియాంటో పాకిస్థాన్ పర్యటన రద్దు చేసుకున్నారు.

## నేడు పీపుల్స్‌ప్లాజాలో మహాహారతి

హైదరాబాద్ : ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం రోజున నిర్వహించే భారతమాత మహాహారతిని ఈసారి వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8వ విడత మహాహారతి సందర్భంగా పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాట్లను పపూర్తి చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. వరుసగా 8వ సారి భారతమాత మహాహారతిని వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆదివారం సాయంత్రం పీపుల్స్‌ఎ÷–లాజాలో జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొంటారని చెప్పారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## ఆ ఒక్కటీ లేకపోతే?

ప్రముఖ ఇస్లామిక్ తత్వవేత్త అల్ ఖ్వారిజిమీ చెప్పిన సూత్రం ఏమిటంటే.. 'మీ దగ్గర నీతి, నడవడికలుంటే 1 మార్కు. నైతికతతోపాటు అందమూ ఉంటే ఆ ఒకటికి ఒక సున్నా చేర్చండి, 10. నైతికత, అందంతోపాటు ఐశ్వర్యం కూడా ఉంటే మరో సున్నా చేర్చండి, 100. నైతికత, అందం, డబ్బుతోపాటు అమ్మానాన్న, బంధుగణమూ ఉంటే మరో సున్నా చేర్చండి, 1000. అన్నీ ఉండి కూడా మీలో నైతికత లోపిస్తే.. ముందున్న ఒకటి తొలగించండి, 000' అని మనిషి వ్యక్తిత్వాన్ని గురించి సూత్రీకరించాడు. మనిషిలో నైతికత లేకపోతే అలాంటి వ్యక్తిత్వం శూన్యమన్నారు ఖ్వారిజిమీ. ఇస్లామ్ ధర్మం నైతికతకు ఎంతో ప్రాధాన్యం ఇస్తుంది. నమాజు ఐదు పూటలు విధిగా చేయాల్సి ఉంటుంది. కానీ, నైతికత 24 గంటలూ ఆచరించాలని ఉలేమాల బోధన. నైతికత లోపించినప్పుడు ఎన్నెన్ని నమాజులు, ఉపవాసాలు, మరెన్ని దానధర్మాలు చేసినా అల్లాహ్ ఆమోదించడు. ఇరుగు పొరుగు వారిని దుర్భాషలాడుతూ%ొ% వేళకు నమాజులు చేసినా అవి అల్లాహ్ స్వీకృతి పొందవు అన్నారు ప్రవక్త. మనిషి పరిపూర్ణత్వాన్ని సాధించడానికి దారి చూపే ఆచరణే నైతికత. మనిషి నైతికతపై అతని గొప్పతనం ఆధారపడి ఉంటుంది. నైతికతను పెంచుకోవడానికి జ్ఞానార్జన అవసరం. అలాంటి జ్ఞానాన్ని ఇస్లాం బోధిస్తుంది. సత్ప్రవర్తన, పవిత్రత కలిగి, అవసరమైన వారికి చేతనైన సాయం చేయాలన్నది ఖురాన్ బోధనల సారాంశం. ఆర్థిక సంయమనం ప్రతి మనిషికి చాలా అవసరమని%ొ% ఎవరినీ అతిగా అనుమానించకూడదన్నది ప్రవక్త హితబోధ. ఇతరులపై కారణం లేకుండా నిందలు వేయకూడదు, వారి గురించి చెడుగా మాట్లాడకూడదన్నదీ ప్రవక్త ఉద్బోధ. మన కర్మలకు మనం జవాబుదారీగా ఉండాలనీ, నైతికతకు బలమైన పునాది అయిన ధైర్యాన్ని జీవితంలో ఎప్పుడూ కోల్పోకూడదనీ ఖురాన్ గుర్తుచేస్తుంటుంది.



ఆధ్యాత్మికం

# నిగ నీడలో దేశరాజధాని

న్యూఢిల్లీ : గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ రాజధాని నిఘా నీడలో ఉన్నది. దేశ రాజధాని రిపబ్లిక్‌డే వేడుకలకు ముస్తాబవుతున్న తరుణంలో ఎలాంటి భద్రతా లోపాలూ తలెత్తకుండా ఉండేందుకు 70 కంపెనీలకు పైగా పారామిలటరీ బలగాలు, 15,000 మందికి పైగా పోలీసులను మోహరించడంతో పాటు విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. సెక్యూరిటీ సిబ్బంది ఎక్కువగా ఉండటంతో పాటు డ్రోన్లు, సీసీటీవీ నిఘా, సైబర్ స్పెషలిస్టులతో నగర పర్యవేక్షణ ఉంటుంది. వేడుకలను సజావుగా నిర్వహించేందుకు ఆరు లేయర్ల తనిఖీలు, ఫ్రిస్కింగ్‌లతో బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లు ఉంటాయి. ఫేషియల్ రికగ్నైషన్ సిస్టమ్స్ (ఎఫ్ఆర్ఎస్)తో సహా వేలాది సీసీటీవీ కెమెరాలు, ప్రాంతాలను పర్యవేక్షించడానికి మొబైల్ ఎఫ్ఆర్ఎస్-అనుకూల వాహనాలను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు అనుమానాస్పద వ్యక్తులను వెంటనే గుర్తించడం కోసం క్రిమినల్ డేటాబేస్‌కు లింక్ చేయబడతాయి. పోలీసు బృందాలు పలు ఏజెన్సీలతో మాక్ డ్రిల్‌లు నిర్వహిస్తున్నాయి. అన్ని జిల్లాల డీసీపీలకు సమాచారమందించామనీ, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. "మేము ఇప్పటికే బహుళ లేయర్డ్ భద్రతా ఏర్పాట్లను చేశాం. మా వద్ద ఆరు పొరల తనిఖీ, ఫ్రిస్కింగ్ ఏర్పాట్లు ఉన్నాయి. ఇది కాకుండా, మేము బహుళ లేయర్డ్ బారికేడింగ్ ఏర్పాటు చేశాం. న్యూఢిల్లీ జిల్లాలో ఫేషియల్ రికగ్నైషన్ సిస్టమ్స్‌తో సహా వేల సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశాం" అని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. న్యూఢిల్లీ, ఉత్తర, మధ్య జిల్లాల్లో దాదాపు 4,000 రూఫ్‌టాప్ సెక్యూరిటీ పాయింట్లను గుర్తించారు. పరేడ్‌కు హాజరైనవారికి భద్రతా స్టిక్కర్‌లను అందిస్తారు. పరేడ్ మార్గం, పరిసర ప్రాంతాలలో ఎఫ్ఆర్ ఎస్‌తో దాదాపు 500 అధిక రిజల్యూషన్ తో కూడిన ఏఐ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఢిల్లీ పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మూడు జిల్లాల డీసీపీలు రూట్ సర్వేలు, తనిఖీలు, రద్దీ ప్రాంతాల్లో నిఘా పెంచారు. శాంతిభద్రతల పరి రక్షణకు ప్రత్యేక మార్గాలు, డ్రోన్ పర్యవేక్షణ, సీసీటీవీ నిఘా ఉంటుం దన్నారు. సంసిద్ధతను నిర్ధారించడానికి హౌటల్స్, మాల్స్ భద్రతా సిబ్బందితో ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించామని చెప్పారు.

# ముంబై ఉగ్రదాడుల నిందితుడి అప్పగింతకు అమెరికా సుప్రీం ఓకే

ముంబైలో 2008లో జరిగిన ఉగ్రదాడికి సంబంధించి కీలక నిందితుడిని భారతదేశానికి అప్పగించేందుకు అమెరికా సుప్రీంకోర్టు ఆమోదం తెలిపింది. తనను భారత్ కు అప్పగించకుండా అడ్డుకోవాలంటూ నిందితుడు తహవుర్ రాణా దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ కేసులో రాణా దోషిగా తేలిన నేపథ్యంలో నేరస్థుల అప్పగింత నుంచి మినహాయింపు పొందలేదని స్పష్టం చేసింది. తహవుర్ రాణాను అప్పగించాలంటూ భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి అమెరికా గతంలోనే సానుకూలంగా స్పందించింది. అయితే, రాణా కోర్టును ఆశ్రయించడంతో అప్పగింత వ్యవహారం వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికే పలు కోర్టుల్లో వేసిన పిటిషన్లు కొట్టివేయడంతో చివరి ప్రయత్నంగా రాణా అమెరికా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. తాజాగా సుప్రీంకోర్టు కూడా తిరస్కరించడంతో రాణాను భారత్‌కు అప్పగించడం ఖాయమని అమెరికా న్యాయ నిపుణులు చెబుతున్నారు. 26/11 ముంబై దాడితో సంబంధమున్న తహవుర్ రానాను త్వరలో భారత్‌కు తీసుకురావచ్చని తెలుస్తోంది. భారత్ అమెరికా అప్పగింత ఒప్పందం ప్రకారం, అతనిని భారతదేశానికి పంపడానికి 2024 ఆగస్టులో అనుమతి లభించింది. తనను భారత్‌కు అప్పగించవద్దంటూ పలుమార్లు రానా అమెరికా కోర్టులను ఆశ్రయించాడు. చివరికి జనవరి 1న భారత్‌కు అప్పగిస్తూ అమెరికా సుప్రీంకోర్టు గట్టిగా ఆమోదించింది. ప్రస్తుతం లాస్ ఏంజెల్స్ జైలులో ఉన్నాడు. పాకిస్థాన్ సంతతికి చెందిన తహవుర్ రానా ఐఎస్ఐ, లష్కరే తోయిబాలో సభ్యుడు. ముంబై దాడి ఘటనలో రానా కీలక పాత్ర పోషించాడని నిఘా వర్గాలు తేల్చాయి. లష్కరే తోయిబాలో చేరడానికి ముందు, తహవ్వూర్ పాకిస్తానీ సైన్యానికి వైద్యుడిగా కొనసాగాడు. అనేక యుద్ధాలలో పాకిస్తాన్ సైన్యానికి చెందిన సైనికులకు చికిత్స చేశాడు. జనవరి 12, 1960లో జన్మించిన తహవుర్, పాకిస్తాన్‌లోని హస్సబ్దల్ జిల్లాలోని క్యాడెట్ కళాశాల నుండి వైద్య విద్యను అభ్యసించాడు. పాకిస్తాన్ ఆర్మీ నుండి పదవీ విరమణ చేసిన తరువాత, అతను కెనడా పౌరసత్వం తీసుకుని అక్కడికి వెళ్లి అక్కడ ఇమ్మిగ్రేషన్ వ్యాపారం ప్రారంభించాడు. 2011లో డెన్మార్క్ వార్తాపత్రిక కార్యాలయంపై దాడిలో లష్కరే తోయిబాకు మద్దతిచ్చినందుకు తహవుర్‌కు అమెరికన్ కోర్టు శిక్ష విధించింది. ఈ కేసులో 2013 జనవరి 17న, అక్కడి కోర్టు అతనికి 14 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. అయితే ఇప్పటి వరకు 26/11 ముంబై దాడుల ఆరోపణలపై తహవుర్‌ను దోషిగా నిర్ధారించలేదు. తహవుర్, హెడ్లీ మొదట క్యాడెట్ కాలేజీ, హసన్ అబ్దుల్ మిలిటరీ కాలేజీలో కలుసుకున్నారు. ఆ తర్వాత ఇద్దరూ బెస్ట్ ఫ్రెండ్స్ అయ్యారు. డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ కాలేజీలో ఉన్నప్పుడు అసలు పేరు దావూద్ గిలానీ. రానా పాకిస్తాన్ మెడికల్ కాలేజీలో కెప్టెన్ జనరల్ డ్యూటీలో చేరాడు. అతను గట్టి పాకిస్తానీ. భారత వ్యతిరేక భావజాలం కలిగిన వ్యక్తి. రానా 1997లో పాకిస్థాన్ నుంచి కెనడాకు వెళ్లి అక్కడ 2011లో కెనడా పౌరసత్వం తీసుకున్నాడు. రానా ఫస్ట్ వరల్డ్ ఇమ్మిగ్రేషన్ పేరుతో ఒక కంపెనీని స్థాపించాడు. చికాగో, టొరంటో, న్యూయార్క్‌లలో దాని కార్యాలయాలను కూడా స్థాపించాడు. రానా ఒట్టావాలో తన తండ్రి, సోదరుడుతో కలిసి ఇంటిని కూడా నిర్మించుకున్నాడు. తహవుర్ తమ్ముడు అబ్బాస్ రానా కెనడాలోని "ది హిల్ టైమ్స్" వార్తాపత్రికలో పనిచేశాడు. పాకిస్తాన్ ఆర్మీలో మేజర్‌గా ఉన్న మేజర్ ఇక్బాల్‌తో టచ్‌లో ఉంటూ కెనడా, అమెరికా, భారతదేశం గురించి అంతర్గత సమాచారాన్ని రానా పంచుకునేవాడు. ముంబై దాడులకు రానా ప్రధాన కుట్రదారుగా నిఘా వర్గాలు భావిస్తున్నాయి. 26/11 దాడిని హెడ్లీ నుండి పూర్తి చేయడంలో, అది మేజర్ ఇక్బాల్‌ను చేరేలా చేయడంలో తహవుర్ రానా ముఖ్యమైన పాత్ర పోషించాడు. ఆ తర్వాతే దాడికి సంబంధించిన బ్లూప్రింట్ సిద్ధమైంది. హెడ్లీని ముంబైకి పంపించి, ఎక్కడ దాడి నిర్వహించాలనే బాధ్యతను రానాకు అప్పగించినట్లు సమాచారం. అంతే కాదు, హెడ్లీని ఎవరూ అనుమానించకుండా ఉండేందుకు, రానా ముంబైలో తన ట్రావెల్ ఏజెన్సీ బ్రాంచ్‌ను ప్రారంభించాడు. 2013లో రానా తన స్నేహితుడు హెడ్లీతో కలిసి ముంబయి దాడికి పాల్పడ్డాడని, డెన్మార్క్‌లో దాడికి ప్లాన్ చేసినందుకు దోషిగా తేలింది.

# నేటి నుంచి రైతుభరోసా

## అసలుసిసలు రైతులకే పథకం
## ఆశగా చూస్తున్న జిల్లా రైతాంగం

నిజామాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రకటించిన రైతుభరోసా పథకం సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. నేటినుంచి పథకం మలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతు భరోసాలో భాగంగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత మాట మార్చి ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని ప్రకటించింది. రైతులకు పెట్టుబడి సాయాన్ని ఈ నెల 26 నుంచి అందజేస్తామని ప్రకటించిన ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించడానికి అధికారులు గ్రామాల్లో పర్యటించి సభల ద్వారా వివరాలు సేకరించారు. ఈనెల 20 వరకు భూముల గుర్తింపు ప్రక్రియ నిర్వహించగా, 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు ఏర్పాటు చేసి అనర్హుల జాబితాను ప్రదర్శించారు. భూ భారతి పోర్టల్‌లో నమోదై ఉన్న వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు ఏడాదికి రూ.12 వేలు అందించనున్నారు. ఇండ్లు, కాలనీలుగా మారిన భూములు, లే అవుట్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు ఉపయోగించేవి, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుగుణంగా లేని భూములకు రైతు భరోసా వర్తించదు. వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గ్రామాలవారీగా భూముల గుర్తింపు ప్రక్రియ చేపట్టారు. ప్రతి గ్రామ పట్టాదారు పాసు పుస్తకాల జాబితాతో పాటు విలేజ్, గూగుల్ మ్యాప్ సహాయంతో గ్రామాల్లో పర్యటించి భూములను పరిశీలించారు. అనంతరం మండల తహసీల్దార్, వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల్లోని సర్వే నంబర్లను పరిశీలించి సాగులో లేని భూములను నిర్ధారించారు. ఇలా గుర్తించిన వాటిని గ్రామసభలో వినిపించి ఆమోదం తీసుకున్నారు. ల్గ÷తు భరోసా పథకం విషయంలో రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం రూ.2 లక్షల రుణమాఫీ మాదిరి కాకుండా సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎన్ని ఎకరాలున్నా అందించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా మొదట ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని మాట తప్పి ఇప్పుడు రూ.12 వేలు ఇస్తామంటుందని, నామ్‌కే వాస్తేగా కాకుండా అర్హులైన రైతులందరికీ ఈ సాయం అందించాలని అన్నదాతలు కోరుతున్నారు. ఇండ్లు, కాలనీలుగా మారిన భూములు, లే అవుట్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు ఉపయోగించేవి, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుగుణంగా లేని భూములకు భరోసా ఇవ్వమని ముందే తేల్చారు. ఈ క్రమంలో నేటినుంచి భరోసా పథకం అమల్లోకి రానుంది.

# నేటి నుంచే 4 పథకాలకు శ్రీకారం

చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాంఛనంగా ప్రారంభించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండలస్థాయి అధికారులను నియమించాలని తెలిపింది. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్ధిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మార్చి 31 లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి.. నిజమైన లబ్దిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు లబ్ది చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవని సర్కార్ హెచ్చరించింది. సంక్షేమ పథకాల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల వెరిఫికేషన్ కోసం గ్రామసభలు నిర్వహించామని, ఇచ్చిన హామీ మేరకు రేపటి నుంచి పథకాల ప్రారంభిస్తామన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. పవిత్రమైన గణతంత్ర దినోత్సవం రోజున ఇచ్చిన మాట ప్రకారం నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామన్నారు. మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా తీసుకొని నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు అందిస్తామని, మార్చి వరకు ప్రక్రియ పూర్తి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. పథకాల్లో ఎలాంటి సీలింగ్ లేదని, అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికి రైతు భరోసా ఇస్తామని భట్టి వివరించారు. నాలుగు కొత్త పథకాలు ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించామని చెప్పారు. గ్రామాల్లో పథకాల కోసం లక్షల అప్లికేషన్లు వచ్చాయన్నారు. నవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని చెప్పారు. వ్యవయసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు మంత్రి ఉత్తమ్. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేపు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ.. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండని అన్నారు. బీపీఎల్ కుటుంబాలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని పేర్కొన్నారు. గత పదేళ్ళుగా దొడ్డు బియ్యం ఇచ్చారు.. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపై బయట ఆహార పదార్థాలు కొనుక్కోవాల్సి ఉండదని అనుకుంటున్నానన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. భారతదేశంలో రికార్డు స్థాయిలో పంటలు పండించింది తెలంగాణ రైతాంగం అని అన్నారు. దేశంలోనే రూ.7525 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. 21వేల కోట్ల రైతు రుణమాఫీ, 3వేల కోట్ల రైతు భీమా కట్టామని తెలిపారు. రేపట్నుంచి రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని రైతు భరోసా అమలు చేయబోతున్నా మని అన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికీ రైతు భరోసా ఇస్తున్నాం.. 40 వేల కోట్లు ఒక్క సంవత్సరంలోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేస్లాపూర్‌లో నాగోబా జాతర సందడి

తదితర ప్రాంతాలలో చేపడుతున్న పనులను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతర ఏర్పాట్లు, చేపట్టవలసిన పనుల వివరాలను వివిధ శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. నాగోబా జాతర ఏర్పాట్లపై ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, ఎండోమెంట్ అధికారులు,ఇతర జిల్లా ఉన్నతాధికారులతో ఇటీవల సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమైన శాఖలకు సంబంధించిన విధులను షిఫ్ట్ ల వారిగా కేటాయించడం జరిగిందనీ, వారం రోజుల పాటు జరిగే నాగోబా జాతరలో సంబంధిత అధికారులు విధులు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ముఖ్యమైన కూడళ్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భక్తులకు ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని, ప్రశాంతంగా దైవదర్శనం చేసుకొని, తిరుగు ప్రయాణం చేసేంతవరకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. సమీక్షలలో అనంతరం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద మహా జాతర నాగోబా జాతర అని, ఈ జాతరను అందరి సమన్వయంతో విజయవంతం చేయాలనీ అన్నారు. ముఖ్యంగా జాతరకు సంబంధించి ప్రతి బస్ కు నాగోబా జాతర నిర్వహించు స్టిక్కర్లను అతికించాలని, నాగోబా జాతర అన్ని జిల్లాలకు తెలిసేలా అన్ని బస్టాండ్ లలో, ఖిఅ బస్ లకు స్టిక్కర్లు వేయాలని తెలిపారు. ముఖ్యంగా జాతర లో హోటల్స్, తినుబండారాలు, తదితర వ్యాపారులు కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఆహారం కలుషితం కాకుండా, నిలువ ఉంచకుండా ఎప్పటికప్పుడు ఏరోజుకారోజు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని ఆహారాభద్రతా కమిటి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు.నాగోబా జాతరకు సంబంధించి అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, బారికేడ్లు, పోలీస్ బందోబస్తు, పోలీస్ క్యాంప్ ను ప్రతి ఏడాది లాగే ఏర్పాటు చేయడం జరుగుతుందని, జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా అన్నిచోట్ల ప్రత్యేక పోలీసు బందోబస్తును తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ.. వారం రోజుల పాటు జరిగే జాతరలో భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఊరుకునేది లేదు

కరీంనగర్ మేయర్ సునీల్ రావు భాజపాలో చేరిన అనంతరం బండి సంజయ్ మాట్లాడారు. 'ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ భాజపానని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చినా గత పదేళ్లలో ఏనాడూ భారాస నేతలు నన్ను పిలవలేదు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు నేను నిధులు తీసుకొస్తే.. వాళ్లు పనులు ప్రారంభించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు నిధులను దారిమళ్లిస్తే.. కొట్లాడి మరీ అడ్డుకున్నానని అన్నారు. కరీంనగర్ కోసం ఎంత కష్టపడినప్పటికీ నన్ను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా దూరంపెట్టారు. మోదీ ప్రభుత్వం అందించిన నిధులతోనే కరీంనగర్‌లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు అర్థమైంది. భారాస పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయింది. మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నారు' అని బండి సంజయ్ దుయ్యబట్టారు. రేవంత్‌కు గురువు కేసీఆరేనని బండి సంజయ్ అన్నారు. 'రేవంత్‌కు కేసీఆరే గురువు. కేసీఆర్ ఏం చేశారో.. రేవంత్ అదే చేస్తున్నారు. రేవంత్ పనిలో కొత్తదనం ఏమీ లేదు. ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? కాళేశ్వరం అవినీతి ఎక్కడకు పోయింది? కేసీఆర్‌ను జైల్లో ఎందుకు వేయడం లేదు? రేపే అరెస్ట్ అని ఇంకా ఎన్ని రోజులు అంటారు? ఫార్ములా కారు రేసు కేసులో కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? గ్రీన్ కో కంపెనీ నుంచి కాంగ్రెస్‌కు డబ్బులు ముట్టాయ్. దావోస్‌కు రెండుసార్లు పోయినా.. పెట్టుబడులపై స్పష్టత లేదు. శ్వేత పత్రం విడుదల చేయాలి' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# ఢిల్లీలో పాగాకు బిజెపి యత్నాలు

ఈ మ్యానిఫెస్టోలో బిజెపి ఢిల్లీ ప్రజలకు పలు హామీలిచ్చింది. శరణార్థి కాలనీల్లోని ప్రజలకు యాజమాన్య హక్కులను కల్పించడం, దేశ రాజధానిలో 13 వేలు సీల్ చేసిన దుకాణాలను తిరిగి తెరవడం వంటి హామీలను బిజెపి ప్రకటించింది. మ్యానిఫెస్టో విడుదల కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా మాట్లాడుతూ.. '17 వేలకు పైగా అనధికార కాలనీలకు యాజమాన్య హక్కులు కల్పిస్తున్నట్టు మోడీజీ ప్రకటించారు. గతంలో ఈ కాలనీలకు నిర్మాణం, కొనుగోలు లేదా అమ్మకం కోసం అనుమతి లేదు. ఇప్పుడు ఈ కాలనీల్లో వారికి పూర్తి యాజమాన్య హక్కుల్ని కల్పించడం ద్వారా గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ నిబంధనలు, ఢిల్లీలో చట్టాల ప్రకారం ఆ కాలనీల్లో భవనాలను నిర్మించుకునే హక్కు, వాటిని అమ్ముకునే హక్కుకానీ వారికి లభిస్తుంది. ఢిల్లీలో సీల్ చేసిన 13 వేల షాపుల్ని తెరిచేందుకు న్యాయపరమైన సలహాలను న్యాయవాదులతో కలిసి చర్చిస్తాము. దీని కోసం ప్రత్యేకంగా జ్యుడిషియల్ అథారిటీతో ఈ షాపులను తిరిగి ఆరునెలల్లోపు తెరుస్తాము' అని ఆయన అన్నారు. అలాగే ఢిల్లీలో వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు హోంమంత్రి ప్రకటించారు. ఈ వెల్ఫేర్ బోర్డు ద్వారా ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు కార్మికులు జీవిత బీమా పొందే అవకాశమున్నట్లు అమిత్‌షా ప్రకటించారు. ఈగా, ఢిల్లీలో నిరుద్యోగ యువత కోసం 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు బిజెపి ప్రకటించింది. వందశాతం ఢిల్లీని ఎలక్ట్రిక్ బస్ నగరంగా మార్చనుంది. ఆప్ హయాంలో యమునా నదిని శుభ్రపరచలేదు. తాము అధికారంలోకి వస్తే యమునా నదిని శుభ్రపరుచుతామని బిజెపి తెలిపింది. ఇక మహిళలకు నెలకు 2 వేలు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు బిజెపి హామీ ఇచ్చింది.

# విధ్వంసం నుంచి అబివృద్ధి వైపు అడుగులు

సింగపూర్ వాళ్లకు కూడా జగన్ ప్రభుత్వం విధ్వంసం చూపించిందని.. అందువలనే వాళ్ళు రావడానికి విముఖత చూపించారని తెలిపారు. ఏపీ అంటే గ్లోబల్‌గా అసహ్యం వేసే పరిస్థితికి తీసుకుని వచ్చారని మండిపడ్డారు. రాజకీయాల్లో అర్హత లేని వ్యక్తులు వస్తే ఇటువంటి పరిస్థితి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేశారు. ఏపీకి హైదరాబాద్ లేదు అని రేవంత్ రెడ్డి అన్న వ్యాఖ్యలపై స్పందించిన సీఎం.. 'నేను హైదరాబాద్‌ను తెలుగు కమ్యూనిటీ కోసం డెవలప్ చేశాను.. దానిని ఎవరూ ఎలా చెప్పుకున్నా పర్వాలేదు' అని తెలిపారు.. జిందాల్ కూడా దావోస్ వచ్చారని... కడప స్టీల్ గురించి స్టార్ట్ చేయమని చెప్పినట్లు తెలిపారు. 95 వేల కోట్లు రూపాయలతో బీపీసీఎల్ రిఫైనరీ ఏపీలో స్టార్ట్ కాబోతుందన్నారు. ఆరునెలల్లో డీపిఆర్ రెడీ అవుతుందన్నారు. దేనికోసం దావోస్ వెళ్లి ఎంవోయూ ఎందుకు చేసుకోవాలని... అవసరం లేదుగా..ఎంవోయూలు చేసుకుంటేనే పరిశ్రమలు వచ్చినట్లు కాదన్నారు. మనం చేసే నెట్‌వర్క్ వలన భవిష్యత్‌లో పరిశ్రమలు వస్తాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌ను గతంలో అలానే డెవలప్ చేశానని.. అక్కడే తన తరువాత వచ్చిన వాళ్ళు హైటెక్ సిటీని ఎవరూ కూల్చలేదన్నారు. ఏపీలో ప్రజలు వచ్చి తనను కలిసే ప్రజా వేదికను కూల్చేశారని... ఆ తరువాత కూడా విధ్వంసం జరిగిందన్నారు. వ్యవస్థలు కూడా విధ్వంసం జరిగాయన్నారు. రాజధాని లేకుండా చేసి మూడు ముక్కల ఆట ఆడారని మండిపడ్డారు. గన్నవరం ఎయిర్‌పోర్ట్ కు వచ్చే విమానాలు కూడా తగ్గిపోయాయని తెలిపారు. వారికి ఇచ్చే రాయితీలు కూడా జగన్ ఆపారన్నారు. మళ్ళీ వీటన్నిటినీ సరిదిద్దుతున్నానని... మళ్ళీ పునర్నిర్మాణం చేస్తున్నానని చెప్పారు. అందువలనే మనం ముందు వీటిపై దృష్టి పెట్టాలి.. వీటితో పాటు పరిశ్రమలు కూడా తెచ్చుకోవాలన్నారు. మన ఫ్రెండ్ షిప్, మన నెట్వర్క్ తప్పనిసరిగా పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఉపయోగపడతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రూ.95 వేల కోట్లతో ర్గి÷నైరీ ఏపీలో స్టార్ట్ కాబోతుంది. ఆరు నెలల్లో డీపీఆర్ రెడీ అవుతుంది. అతిపెద్ద ర్గి÷నైరీ రామాయపట్నంలో రూ.96 వేల కోట్లతో వస్తుంది. మిట్టల్ ప్లాంట్ అనకాపల్లికి వస్తోంది. రూ.1.35లక్షల కోట్లతో పనులు మొదలుపెడుతున్నారు. మరో సంవత్సరంలో కాకినాడకు గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ రాబోతుంది. మొత్తం రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులతో వివిధ పరిశ్రమలు ఏపీకి రాబోతున్నాయి. గూగుల్ హెడ్‌తో మొన్న మాట్లాడాం. వారికి ఉన్న సమస్యలన్నీ తొలగించా. గూగుల్ సెంటర్ వైజాగ్‌లో ప్రారంభమైన వెంటనే అది గేమ్ ఛేంజర్ అవుతుంది. టీసీఎస్ కూడా వైజాగ్‌లో సెంటర్ ఏర్పాటు చేయబోతుంది. వైజాగ్ త్వరలో ఐటీ హబ్ కాబోతుందని అన్నారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకు వచ్చే విమానాలూ తగ్గిపోయాయి. వారికి ఇచ్చే రాయితీలూ జగన్ ఆపేశారు. నేను మళ్లీ వీటన్నిటినీ సరిదిద్దుతున్నా. వీటిని మళ్లీ పునర్నిర్మాణం చేస్తున్నా. అందువల్ల ముందు వీటిపై దృష్టి పెట్టాలి. వీటితోపాటు పరిశ్రమలూ తెచ్చుకోవాలి. ఏపీలో పర్యాటక రంగం పెరగాలి. వ్యవసాయంలోనూ డిమాండ్ ఉన్న పంటలు పండించేలా రైతులను ప్రోత్సహించాలి. ఆక్వా కల్చర్‌ను పెంపొందించాలి. దావోస్ పర్యటనలో బిల్ గేట్స్‌తో మాట్లాడిన సమయంలో ఏఐ, దీప్ టెక్ ప్రాజెక్టుల్లో ఏపీకి అడ్వైజర్‌గా ఉండాలని ఆయన్ని కోరాను. అందుకు బిల్ గేట్స్ అంగీకరించారు. బిల్ గేట్స్ వైద్య రంగంలో కొన్ని వినూత్న పద్ధతులు ఏపీలో చేద్దామని చెప్పారు. ప్రివెంటివ్, క్యూరేటివ్ మెడిసిన్‌లోనూ వినూత్న పద్ధతులకు గేట్స్ మిలిందా ఫౌండేషన్ సహకరిస్తుందని ఆయన చెప్పారు. అయితే ఇవన్నీ చేయాలంటే సుస్థిర పాలన, ప్రభుత్వం కొనసాగింపు ఉండాలి. ఆ దిశగానే ప్రయత్నాలు చేస్తున్నాం. దావోస్ పర్యటనకు వెళ్తే మనం నాలెడ్జ్ అప్?గ్రేడ్ చేసుకోవచ్చు. ప్రపంచం ఎటు వెళ్తుందో తెలుసుకోవచ్చు. ప్రపంచం ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఇండస్ట్రీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మీద నడుస్తోంది. మనం కూడా ఆ దిశగా వెళ్లాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తులు చేసే వస్తువులు గ్లోబల్ రేంజ్‌లో తయారు చేస్తే ఎక్కువ రేటు సంపాదించ వచ్చు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌లో దేశంలోనే ఏపీ హబ్‌గా మారాలి. ఇందు కోసం ప్రయత్నాలు ప్రారంభించాం. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని అంతర్జాతీయంగా అందరూ ఆమోదిస్తున్నారు. మన వాళ్లకూ ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పనిచేసే తత్వం ఉంటుంది. ఏపీలో విధ్వంసమైన బ్రాండ్, వ్యవస్థలను ట్రాక్‌లో పెడుతున్నామని చంద్రబాబు చెప్పారు. ఇకపోతే వైసీపీ కీలక నేత విజయసాయి రెడ్డి రాజకీయాలకు గుడ్‌బై చెప్పేయడం, విజయసాయి రెడ్డి రాజకీయ సన్యాసంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. విజయసాయి రాజీనామా అనేది వాళ్ల పార్టీ అంతర్గత సమస్య అని అన్నారు.

# కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కు బిగ్‌షాక్

కరీంనగర్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లు ఉన్నాయి. బీఆర్ఎస్‌కు 24 మంది కార్పొరేటర్లు ఉండగా అందులో పది మంది పార్టీ వీడారు. దీంతో బీఆర్ఎస్ బలం 14కు పడిపోనుంది. బీజేపీకి ఇప్పటివరకు 16 మంది కార్పొరేటర్లు ఉండగా బీఆర్ఎస్ నుంచి 10 మంది చేరుతుండటంతో కమలం పార్టీ బలం 26కు చేరుతుంది. కాంగ్రెస్‌కు 12 మంది కార్పొరేటర్లు, ఎంఐఎంకు 8 మంది కార్పొరేటర్లు ఉన్నారు. ఈనెల 26తో కరీంనగర్ కార్పొరేషన్ పాలకమండలి గడువు ముగియనుంది. ఈ సమయంలో మేయర్, కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడటం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నేత గంగుల కమలాకర్‌కు తనకు గ్యాప్ లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రకటించిన గంటల వ్యవధిలోనే బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వలసలు మొదలవడం కరీంనగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతుండటంతో కమలం పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టినట్టు తెలుస్తోంది.

# ప్రతి అవినీతి వెనకగా గంగుల హస్తం

కరీంనగర్ : కరీంనగర్ భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్‌పై కరీంనగర్ మేయర్ సునీల్ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో భాజపాలో చేరిన అనంతరం సునీల్ రావు మాట్లాడారు. 'తెదేపా నుంచి వచ్చినప్పటికీ.. ఇప్పటికీ గంగుల కమలాకర్ ఆర్థిక పరిస్థితి ఏంటి? టెండర్ల తర్వాత కమిషన్లు ముడితే చాలు.. ఆ తర్వాత గంగుల కనిపించరు. ఆ పనుల గురించి అసలు పట్టించుకోరు. కరీంనగర్‌లో జరిగిన ప్రతి కుంభకోణం వెనక ఆయన పాత్ర ఉంది. బండి సంజయ్ కృషితోనే కరీంనగర్ నగర అభివృద్ధి జరిగిందని అన్నారు. అభివృద్ధి కోసమే తాను బిజెపిలో చేరానని అన్నారు. కరీంనగర్ అభివృద్ధిని గంగుల కమలాకర్ ఏనాడూ పట్టించుకోలేదు. డ్రైనేజీ నీళ్లు మళ్లించకుండా మానేరు రివర్ ఫ్రంట్ పేరిట నిధులు వృథా చేశారు. నగర అభివృద్ధి ఆగిపోవద్దని నేను ఇంతకాలం సైలెంట్‌గా ఉన్నా. చెక్‌డ్యామ్‌లు ఎందుకు కొట్టుకుపోయాయి? చెక్‌డ్యామ్‌లు, రోడ్ల కాంట్రాక్టర్లంతా గంగుల బినామీలే. నాకు మేయర్ పదవి రాకుండా ఆనాడే అడ్డుపడ్డారు. కేవలం కేంద్ర నిధులతోనే నగర అభివృద్ధి జరిగింది. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగురవేస్తాం. మరికొంత మంది కార్పొరేటర్లు భాజపాలో చేరుతారు' అని సునీల్‌రావు తెలిపారు.

# కెసిఆర్ సోదరి సకలమ్మ మృతి

కాగా, కేసీఆర్‌కు సకలమ్మ 5వ సోదరి. ఆమె స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పెదిర. భర్త హన్మంతరావు కొన్నేండ్ల క్రితమే మృతిచెందారు. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు.

# లంచాల అడ్డగా మారిన తెలంగాణ

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పెరిగిన అవినీతి
## గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు

హైదరాబాద్ : రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రం లంచాల అడ్డాగా మారిందని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసు అధికారులు లంచాలు తీసుకోవడంపై ఎమ్మెల్యే తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు రాజాసింగ్ ఒక వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం లంచాలకు అడ్డాగా మారిపోయింది. ఒకప్పుడు కానిస్టేబుల్, ఎస్ఐ, ఏసీపీ లంచాలు తీసుకోవాలంటే భయం ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత లంచాల దందా పెరిగింది. కరీంనగర్ జిల్లా పరిధిలోని జమ్మికుంట పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్‌కు సంబంధించిన ఓ ఆడియో క్లిప్ వైరల్ అవుతోంది. ఆ ఇన్‌స్పెక్టర్ ఓ కేసులో 3 లక్షలు లంచం తీసుకున్నట్లు ఆ ఆడియోలో ఉంది. ఇన్‌స్పెక్టర్ బాత్రూంలో డబ్బులు పెట్టినట్లు బాధితుడు చెబుతున్నాడు. సీసీటీవీ ఫుటేజీ చెక్ చేయాలని బాధితుడు ఉన్నతాధికారులను వేడుకుంటున్నట్లు ఆడియోలో ఉందని రాజాసింగ్ తెలిపారు. ఇక తన నియోజకవర్గం గోషామహల్ పరిధిలోని షాహినాత్ గంజ్ పోలీసు స్టేషన్‌లో సీఐ ఏ బాబు చౌహాన్.. ఒక కేసు నుంచి పేరు తీసేయాలంటే లక్షా యాభై వేలు అడిగిండు. డీల్ రూ. 50 వేలకు్గ ÷నైల్ అయింది. బాధిత వ్యక్తి నుంచి రూ. 50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను అరెస్టు చేశారు. ఈ ఏడాదిలో చాలా వరకు పోలీసులు లంచాలు తీసుకుంటూ అరెస్టు అవుతున్నారు. లంచం మాఫియాపై సీవీ ఆనంద్ దృష్టి పెట్టాలి. పోలీసు అధికారులు వారి ఛాంబర్‌లో కూడా సీసీ కెమెరాలు పెట్టాలని డీజీపీ, సీపీని కోరుతున్నాను. అక్రమంగా కేసు పెట్టిన తర్వాత, ఆ కేసులో పేరు తీసేసేందుకు డబ్బులు అడగడం దారుణం. క్రైమ్‌లో లేని నేను రూ. 50 వేలు ఎందుకివ్వాలని ఏసీబీకి ఫిర్యాదు చేసిండు. మరి క్రైమ్ చేసిన వారి నుంచి ఎంత డబ్బులు వసూలు చేస్తున్నారు..? పోలీసు అధికారులు ఉండే ప్రతి చోట సీసీ కెమెరాలు పెట్టాలి. ఇలాంటి ఆఫీసర్లు లంచాలు తీసుకున్నప్పుడు సస్పెన్షన్ చేయకుండా, జాబ్ నుంచి పూర్తిగా తొలగించాలని, ఇందుకు స్పెషల్‌గా ఒక జీవో తీసుకురావాలని సీఎంకు విజ్ఞప్తి చేస్తున్నాను అని రాజాసింగ్ కోరారు.

# ప్రజల సేవకై పరితపించే వ్యక్తి కొంత శ్రీనివాస్ రెడ్డి

## - మున్సిపల్ కౌన్సిలర్ స్వర్గీయ కొంతం శ్రీనివాస్ రెడ్డి స్మారకార్థం ప్రజలకు ఉచిత వైద్య సేవలు - ప్రతి ఒక్కరు ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు







**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ స్వర్గీయ కొంతం శ్రీనివాస్ రెడ్డి గారి స్మారకార్థం పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి కొంతం శ్రీనివాస్ రెడ్డి గారి కుటుంబ సభ్యులకు శివకృష్ణ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ కరీంనగర్ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరన్ని స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు దగ్గర ఉండి పరీక్షలు చేయించారు. ముందుగా ఎమ్మెల్యే గారిని వైద్య బృందం మరియు పలువురు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కొంతం శ్రీనివాస్ రెడ్డి రెండుసార్లు వార్డ్ మెంబర్ గా రెండు సార్లు కౌన్సిలర్ గా దాదాపు 19 సంవత్సరాలు వారు వార్డు ప్రజలకు ఎన్నో సేవలు అందించారని తను లేని లోటు ప్రతి ఒక్కరికి బాధాకరమని కొంతం శ్రీనివాస్ రెడ్డి నాతో మంచి సంబంధం కలిగినటువంటి వ్యక్తి అని, వారు నిత్యం పేద ప్రజలకు సేవ చేయాలనే పరితపించేవారని మున్సిపల్ సిబ్బందితో కూడా మంచి సంబంధాలు కొనసాగించారని వారి స్మారకార్థం చక్కటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నటువంటి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. కొంతం శ్రీనివాస్ రెడ్డి గారి జ్ఞాపకార్థం ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించిన నేను తప్పకుండా హాజరవుతానని, వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని అలాగే భగవంతుడు వారికి మనోధైర్యం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, షాహీధ సబీర్ ఖాన్,పైడ రవిపద్మ, మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, ఓదెల మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, బైరి రవి, ఢిల్లీ శంకర్,మల్లయ్య, చందు, శంకర్, రామ కృష్ణ, సంతోష్, నరేష్, సుధన్, స్వామి, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్,ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, డా,,మహేశ్వర్ రెడ్డి,కొంతం శ్రీనివాస్ రెడ్డి గారి కుటుంబ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి మొదటి వారం లోపు డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద మౌళిక వసతుల పనులు పూర్తి

## - 2 బీ.హెచ్.కె వద్ద మౌలిక వసతుల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
## - కూనారం రోడ్డులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రెండు పడక గదుల ఇండ్ల వద్ద లబ్ధిదారులకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన పనులు మార్చి మొదటి వారం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని కూనారం రోడ్డు సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని మ సందర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అక్కడ మౌలిక వసతుల నిర్మాణ పనుల పురోగతి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కూనారం రోడ్డు వద్ద గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వద్ద మౌలిక వసతుల కల్పన పనులు దాదాపు పూర్తయ్యాయని, చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం వద్ద లబ్ధిదారులకు అవసరమైన విద్యుత్ సరఫరా, త్రాగు నీటి సరఫరా, డ్రైయినేజ్ పనులు వేగవంతంగా పూర్తి కావాలని, మార్చి మొదటి వారం నాటికి పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏ.ఈ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతుల పంపిణీ

## - విద్యరత్న అవార్డు గ్రహీతకు కళాధర్ రెడ్డికు సన్మానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 25:** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఈరోజు కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశంలో మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద. భారతదేశం యొక్క అత్యంత ప్రసిద్ధ ఆధ్యాత్మిక నాయకులు, దేశ భక్తుడు, మాటలతో మంత్రముగ్ధులను చెయ్యగలిగే గొప్ప వక్త. బ్రతికింది కేవలం 39 సంవత్సరాలే కానీ మరొక 1000 సంవత్సరాలు గడిచిన కూడా చెరిగిపోని ముద్ర వేశారు. అలాంటి మహనీయుడి గురించి నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి దానికి సహకారం అందించిన పిల్లల తల్లిదండ్రులకు, పాఠశాల యజమాన్యానికి ప్రతి ఒక్కరికి లయన్స్ క్లబ్ తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఇటీవల బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా విద్యారత్న అవార్డు అందుకున్న విద్య సంస్థ నడిపి ఎంతోమంది పిల్లలకు భవిష్యత్తును ఇచ్చిన లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి కి రావడం సంతోషకరమని తెలుపుతూ స్కూల్ యాజమాన్యంతో కలిసి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి డాక్టర్ శరణ్య, మారుతి యాదవ్, ప్రెసిడెంట్ ఆలస్కులు యజమాన్యం శ్రీనివాస్, అనిల్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హమాలి సంఘం అధ్యక్షులుగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు..



**జమ్మికుంట జనవరి 25 (ది క్రైమ్ న్యూస్):** హమాలి సంఘం నూతన అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా పింగిలి రమేష్, ఉపాధ్యక్షునిగా వీర్ల సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శిగా సిరిమల్లె వీరయ్య, పోతుల చంద్రమౌళి, కాంతారావు, ఎస్ సమ్మయ్య, భాస్కర్, అశోక్ నరసయ్య, కొమురయ్య. తదితరుల ను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి తనను ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్క హమాలి కార్మికునికి అండగా ఉంటానని తెలిపారు.

# మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌కు ఘన సన్మానం



**జమ్మికుంట జనవరి 25 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వినాయక గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లను పదవి విరమణ ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకర రమేష్ తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 10లోపు ఆర్మీ ప్రవేశ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆర్మీ ప్రవేశ పరీక్షలకు శిక్షణ కోసం ఆసక్తి గలవారు ఫిబ్రవరి 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి నెలలో వెలువడే ఆర్మీ నోటిఫికేషన్‌ను పురస్కరించుకుని స్థానిక యువతకు ఆర్మీలో ఉద్యోగం సాధించడానికి శిక్షణ నిమిత్తం అభ్యర్థులకు ఉచిత వసతి తో కూడిన శిక్షణను అందిస్తున్నామని, ఈ గొప్ప అవకాశాన్ని పెద్దపల్లి జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆర్మీ ప్రవేశ ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను జనవరి 26వ నుండి ఫిబ్రవరి 10 వరకు స్వీకరించడం జరుగుతుందని, పదవ తరగతి, ఆ పై చదివిన 17 1/2 నుండి 21 సంవత్సరాల లోపు వారు( 20-2004 నుండి 20- -2007 మధ్య జన్మించిన) పెద్దపల్లి జిల్లాకు చెందిన వారిని అర్హులుగా నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఉచిత శిక్షణ సంబంధించి మరిన్ని వివరాలకై గ్రామ పంచాయితీ సెక్రటరీ లేదా సంబంధిత మండల పోలీస్ ఎస్.ఐను సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 8309435264, 8333044460 9573688952 నందు సంప్రదించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# బాలికల మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని రంగంపల్లి లో గల బాలికల మైనార్టీ గురుకుల పాఠశాలలో 2025- 26 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రిన్సిపాల్ ఐ. భాగ్యలక్ష్మి తెలిపారు. ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫస్టియర్ లో 40 సీట్లకు గాను మైనార్టీలకు 30, బీసీలకు 5, ఎస్సీలకు 2, ఎస్టీలకు 2, ఓసీలకు 1 చొప్పున సీట్లు కేటాయించడం జరుగుతుందని, 2024-25 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతి గాను, నాలుగో తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కు గాను పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు అర్హులని తెలిపారు. మైనార్టీలకు మొదట దరఖాస్తుల వారిగా, నాన్ మైనార్టీలకు లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేస్తామని, 6,7, 8వ తరగతుల్లో పరిమిత సంఖ్యలో బ్యాక్ లాగ్ మైనార్టీ కేటగిరి సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన బోధనతోపాటు హాస్టల్లో అన్ని వసతులు కల్పిస్తున్నట్టు, అర్హత గల విద్యార్థినిలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, లేదా పాఠశాలకు వస్తే తామే దరఖాస్తు చేస్తామని, మరిన్ని వివరాలకు 7331170848 నెంబర్ కు ఫోన్ ద్వారా సంప్రదించాలని తెలిపారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలి

## - ప్రమాదాల నియంత్రణకు మన వంతు కృషి చేయాలి

## - రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి.వేణు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రోడ్డు పై ప్రయాణించే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమంలో ఆర్.టి.ఓ టి.రంగా రావు తో కలిసి పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాణాలకు సంబంధించి సుప్రీంకోర్టు నుంచి కూడా మార్గదర్శకాలు ఉన్నాయని, ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ ధరించడం, కార్లలో ప్రయాణించే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పట్ల ప్రజల నిర్లక్ష్య ధోరణి వీడాలని అన్నారు. ప్రతి సంవత్సరం దేశంలో జరిగే లక్షా 70 వేల ప్రమాదాలలో లక్షా 30 వేల ప్రమాదాలు రొడ్డు భద్రత



ప్రమాణాలు పాటించడం వల్ల నివారించవచ్చని అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల దురదృష్టవశాత్తు ప్రమాదాలు జరిగినా ప్రాణాలు కాపాడుకోవచ్చని అన్నారు. రోడ్డు పై ప్రమాదాలు క్షణ కాలంలో జరుగుతాయని, వీటిలో చనిపోయే వారిలో 75 శాతం పైగా కుటుంబ పోషకులే ఉంటున్నారని, మన నిర్లక్ష్యం వల్ల మన కుటుంబాలు నష్టపోతున్నారని, ప్రతి ఒక్కరు రొడ్డు భద్రతా ప్రమాణాల పాటించాలని అన్నారు. రొడ్డు పై మనం బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. టి జంక్షన్ దగ్గర ఊర్లలో నుంచి మెయిన్ రోడ్డు కు వచ్చే సమయంలో ఒకటి రెండు సార్లు రొడ్డుకు ఇరు వైపులా చూసుకోవాలని, ఇతర వాహనాలనం ఓవర్ టేక్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ అధికారులు సిబ్బంది చే రోడ్డు భద్రత ప్రమాణాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్ పెక్టర్ ఎం. మధు, సంబంధిత ఆర్.టి.ఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం..

## - అధైర్యపడకండి అర్హులందరికీ సంక్షేమ ఫలాలు - రేపటి నుండి నాలుగు పథకాలు ప్రారంభం.

## - సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని కాంగ్రెస్ నాయకులకు ప్రణవ్ సూచన.

## - కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే వ వీధి రౌడీవా? - గ్రామ సభలో ప్రజలు నిన్ను తిరస్కరించారు.

## - త్వరలో జమ్మికుంట మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం.

**జమ్మికుంట జనవరి 25 (ది క్రైమ్ న్యూస్):** గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న గ్రామ సభలలో ప్రజలు నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందేలాగా చూస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కౌన్సిలర్లుగా ఐదు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవీ లేకపోయినా ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకే గ్రామ సభలు నిర్వహించామని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చూసి ఓర్వలేని స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, నాయకులు ఒక్కరోజు కూడా ఇలాంటి గ్రామసభలు గ్రామాల్లో నిర్వహించలేదని, నిర్వహించకపోగా తమ ప్రభుత్వం చేస్తున్న మంచిని ఓర్వలేకనే చిల్లర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడేళ్ల పాటు ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి హుజురాబాద్



ప్రాంతంలో ఏ ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అర్హులైన పేద ప్రజలకు ఇచ్చాడా అని ప్రశ్నించారు. ప్రజలు ఎవరు అధర్యపడవద్దని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలాగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే వీధి రౌడీ లాగా ప్రవర్తించి హుజురాబాద్ పరువు తీస్తున్నాడని, ఇకపై కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేదే లేదని తీవ్రంగా హెచ్చరించారు. మరోవైపు గ్రామ సభల్లో ప్రజలే ఎమ్మెల్యేను స్వచ్ఛందంగా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్, దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని త్వరలోనే జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పదవి స్వీకరణ కార్యక్రమం ఉంటుందని అన్నారు.



# తపస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ధర్మపురి, జనవరి 25, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పట్టణ కేంద్రాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ నందు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్ తపస్ ను శనివారం ఆవిష్కరించారు. ఈ సమావేశ నందు జిల్లా అధ్యక్షులు బోనగిరి దేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్పల్లి ప్రసాద్ రావు పాల్గొనగా ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ డీఏలను పరిష్కరించాలని కోరారు. నూతన పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని, పదోన్నతులు త్వరితగతిన చేపట్టాలని కోరడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు బండి మహేష్, కాశెట్టి రమేష్ బక్క శెట్టి రవీందర్, శ్రీనివాసరావు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాశెట్టి శ్రీనివాస్, కనపర్తి సంతోష్, మండల బాధ్యులు చల్ల కృష్ణ, బండి ప్రవీణ్ గడిపెల్లి కిరణ్, బక్కశెట్టి రవీందర్ కాశెట్టి వెంకటరమణ, బండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రీడ దుస్తులు అందజేత



**రామగిరి(ది క్రైమ్ న్యూస్) జనవరి 25:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్లో జంగపల్లి అనిల్ టీంకు సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి చేతులమీదుగా శనివారం క్రీడా మైదానంలో వారి టీం సభ్యుల అందరికి క్రీడా దుస్తులు అందజేశారు. ఆటలకు సంబందించినవి మాత్రమే కాకుండా ఇంకా ఎన్నోరకాల సేవలు అందించాం, ఇకముందు అందిస్తూనే ఉంటామని ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఈ సందర్బంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొయ్యడ సతీష్, మచ్చగిరి రాము, మల్లారపు అరుణ్ కుమార్, పోతుల కుమార్, సుందరం ఫౌండేషన్ సభ్యులు జంగపల్లి లక్ష్మణ్ , కన్నూరి నగేష్, చెన్నోజు చంద్రశేఖర్, తో పాటు టీమ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## - విశ్రాంత ఎస్పీ మదాస్ రమేష్ బాబు



**ధర్మపురి, జనవరి 25, (ది క్రైమ్ న్యూస్):** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని విశ్రాంత ఎస్పీ మదాస్ రమేష్ బాబు అన్నారు. స్నేహమిత్ర యూత్ వ్యవస్థాపకులు న్యాయవాది జాజాల రమేష్ అధ్వర్యంలో నేరెళ్ల గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను విశ్రాంత ఎస్పీ మదాసు రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని ఆయన పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యంని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజి ఎంపీటీసీ సభ్యులు రెడ్డవేణి సత్యం, నేరెళ్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసరాపు బలగౌడ్, గోవిందుపల్లే అధ్యక్షులు పురంశేట్టి మల్లేశం, మాజీ ఎంపీటీసీ సభ్యులు కాశెట్టి మల్లేశం, సామజిక సేవకులు బైరి గణేష్, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఛైర్మెన్ జంగిలి తిరుపతి, అరబిందో అధినేత జాజాల రవీందర్, హెల్పింగ్ హాండ్స్ అధినేత పాదం గంగారెడ్డి, గోవిందుపల్లే మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు పురంశెట్టి సుధాకర్, నాయకులు పోతరాజు లింగారెడ్డి, కోల రాయమల్లు, వేముల రమేష్, మడిశెట్టి లక్ష్మణ్, చాకినం వెంకటేశం, క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ సామల ప్రశాంత్, జంజూరు నవీన్, దాస గణేష్, తీగల నవీన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవం...





**జమ్మికుంట జనవరి 25 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనవి శాస్త్ర విభాగం, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ అధ్యక్షతన శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓటు ప్రాముఖ్యత గురించి వివరించారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ఎన్నికలలో తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఓటర్ల దినోత్సవం పురస్కరించుకోని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి . రమేష్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదెలు కుమార్, రాజనితి శాస్త్ర విభాగ అధ్యాపకరాలు డాక్టర్ మాధవి. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రవి, రవీందర్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం అధ్యాపకులు డాక్టర్ గణేష్, డాక్టర్ ఉమా కిరణ్, కిరణ్ కుమార్, రాజాకుమార్, మమత, సుష్మ, రవిప్రకాశ్, ప్రశాంత్ అరుణ్ రాజ్, రమేష్, శ్రీనివాస్ సాయి విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన రేండ్ల కుమార స్వామి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 25:** మృతుని కుటుంబానికి 5000 రూపాయలను ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా శనివారం రేండ్ల కుమార స్వామి అందజేశారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామ నివాసి శతాధిక 106 సంవత్సరాల వృద్ధుడు (మేదరి) ఎనమనగండ్ల రాములు శుక్రవారం రాత్రి పరమపదించారని తెలియగానే రేండ్ల శారద కుమారస్వామి వారి పార్థివదేహానికి పూలమాలవేసి సంతాపం తెలియజేయడం జరిగింది. అనంతరం వారు మన ఊరిలో చేసిన సేవలు అమోఘం. వారి జీవితం నుండి చాలా నేర్చుకోవలసిన విషయాలు ఉన్నాయి, వారికున్న దేవుని పట్ల భక్తి భావం, రామాయణ, మహాభారత, భాగవతం సంబంధించిన విషయాలలో, మన సంప్రదాయాల విషయంలో, జానపదం, పాటలలో వారికున్న జ్ఞానం అమోఘం అని కొనియాడుతూ వారి కుటుంబ సభ్యులకి అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయలు అందజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్నీ ప్రార్థించారు.

# కమాన్ పూర్‌లో వైద్య విద్యార్థులు ఇంటింటా సర్వే




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 25:** కమాన్ పూర్ మండల కేంద్రంలో గోదావరిఖని సింగరేణి మెడికల్ కాలేజ్ విద్యార్థులు ఇంటింటా సర్వే నిర్వహించారు. దత్తత గ్రామాల్లో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ దత్తత తీసుకున్న ఇండ్లలో వారి వివరాలను సేకరించారు. రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు సింగ్ ఆదేశాల మేరకు కుటుంబ దత్తత కార్యక్రమాన్ని నిర్వహించారు. దీని యొక్క ముఖ్య ఉద్దేశం సమాజంలో ఎన్ని రకాల కుటుంబాలు ఉన్నాయని వారి వార్షికాదాయం వారి యొక్క పిల్లల సంఖ్య వారి యొక్క జీవన స్థితిగతులను తెలుసుకొని పొందుపరిచారు. ఆరోగ్య అలవాట్లు మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా వైద్య సమస్య ఉన్నచో సంప్రదించాలని వైద్య విద్యార్థులు కోరారు. నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కావ్య, ఈ రవీందర్, ఆరోగ్య పర్యవేక్షకులు టి నాగరాజు, కమాన్ పూర్ వైజాగ్ డాక్టర్ సల్మా తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సేవ సంఘ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన విప్ లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, జనవరి 25, (ది క్రైమ్ న్యూస్):** పద్మశాలి సేవ సంఘ నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించారు. ధర్మపురి పట్టణ పద్మశాలి సేవ సంఘ నూతన సంవత్సరాది క్యాలెండర్ ను శనివారం రోజున సంఘ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురిలోని కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ లో ధర్మపురి పట్టణ పద్మశాలి సంఘము సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు చేరాలన్నదే ప్రభుత్వ సంకల్పం

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను శనివారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ...... కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు ఆర్థికంగా కొండంత భరోసానిస్తూ సంతోషకరమైన భవిష్యత్తు కోసం ఎంతో మేలు చేస్తాయని, పేదల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి వెల్లడించారు.ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ లబ్ధిపొందే విధంగా నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు చేరాలన్నదే ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే కవ్వంపల్లి



పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల ఉప తహశీల్దార్ బి. రాకేశ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, ఎస్ఎల్ గౌడ్, గోపు మల్లారెడ్డి, బండారు రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, పోలు రమేశ్, రాము, సిరిగినేని కొండల్ రావు, ఇనుకొండ వీరచంద్రారెడ్డి, డాక్టర్ బండారుపల్లి లక్ష్మణ్, తమ్మనవేణి రమేశ్, పోతుగంటి శ్రీనివాస్,ఆసిక్ పాషా, కాసర్ల సమ్మయ్య, పొన్నాల చిరంజీవి, గోదారి రాజమల్లు, వరాల అనిల్, తాళ్లపల్లి శ్రీనివాస్, బూత్కూరి శ్రీనివాస్, రాచపల్లి దుర్గాప్రసాద్ తోపాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులకి మొదటి విడతలో ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

## - టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, సెక్రటరీ, సామంతులు శ్యామ్

**భూపాలపల్లి, జనవరి - 25:(ది క్రైమ్ న్యూస్)** : తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులకు అధికారులు ఇందిరమ్మ ఇండ్లను వెంటనే సాంక్షన్ చేసే విదంగా నియోజకవర్గంలో ని ఎమ్మెల్యేలు సపోర్ట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, సెక్రెటరీ సామంతుల శ్యామ్‌లు కోరారు. జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో శనివారం మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు, అన్ని మండలాల్లో పని చేస్తున్నటువంటి జర్నలిస్టు ఇందిరమ్మ ఇళ్లకు అప్లై చేసుకున్నట్లయితే వెంటనే వారికి ఇండ్లను మంజూరు చేయడం కోసం అధికారులతో పాటు ఆయా నియోజకవర్గ



ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు గారు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు సహకరించి వారికి లబ్ధి చేకూరేలా సహాయం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నిరంతరం శ్రమించిన జర్నలిస్టులకు ఎన్నో ఆశలు చూపించిన అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం వృత్తిపరమైన ఇబ్బందులను, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే జర్నలిస్ట్ వృత్తిని వారి మనుగడను కాపాడడం కోసం కనీసం ఈ ప్రభుత్వమైనా సంక్షేమ పథకాలు మొదటి దశలో జర్నలిస్టులకు అందే విధంగా చూడాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గారికి , మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్ బాబు గారిని వారు అభ్యర్థించారు. అంతేకాకుండా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటుకు సరైన స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# ఓటు హక్కు వజ్రాయుధం: తహసిల్దార్ వాసంతి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 25:** ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకొన్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని ఓటు హక్కు పవిత్రమైనది పరిపాలన విధానానికి ఆయుధం లాంటిదని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి అన్నారు. శనివారం జాతీయ దినోత్సవం సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ పాఠశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. అలాగే అక్కడ విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన వారు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించు కోవాలని కోరారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ తప్పకుండా వినియోగిం చుకోవాలని ప్రభుత్వాల ఏర్పాటులో మనం ఓటు కీలకమని పేర్కొన్నారు.అందుకే ఎలాంటి ప్రలోభాలకు తలవంచకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి. ప్రపంచంలో



ప్రజాస్వామ్యానికి దిక్సూచి అయిన ఓటును వినియోగించుకోవటం ప్రజల ప్రధాన కర్తవ్యం.అప్పుడే దానికి సార్థకత ఉంటుంది.నిజమైన ప్రజాస్వామ్యానికి పునాది ఓటు. అందుకే ఎవరూ ఓటు అనే విలువైన ఆయుధాన్ని నోటుకు అమ్ముకోవద్దు. మనం వేసే ఓటుతోనే నవసమాజ నిర్మాణం సాధ్యమవుతున్నది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైన వజ్రాయుధం. 'ప్రజల చేత ఎన్నుకోబడి, ప్రజల కొరకు పనిచేస్తూ , ప్రజలే పాలకులుగా గల పాలన విధానమే ప్రజాస్వామ్యం'. మనది సర్వస్వతంత్ర భారతదేశం. 'లౌకిక, సామ్యవాద, సర్వసత్తాక, ప్రజాస్వామిక' దేశమని మన రాజ్యాంగంలో మనమే చెప్పుకున్నాం. స్వేచ్ఛా సమానత్వం మన దేశ ఆదర్శం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ లలిత ఎంఈఓ విజయ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సతీష్ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ ,తోపాటు శ్రీనివాస్ గోస్కుల రజిత, అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణకుమారి, భాగ్యలక్ష్మి, కుమారి, తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని ప్రతిజ్ఞ.

**కూకట్ పల్లి జనవరి 25 (ది క్రైమ్ న్యూస్):** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కెపిహెచ్బి కాలనీలోని రమ్య గ్రౌండ్ జిహెచ్ఎంసి వార్డు కార్యాలయం వద్ద శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి జాతి, మతం, కులం, వర్గం లాంటి భేదాభిప్రాయాలు లేకుండా, ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో నిర్భయముగా ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా నరసింగరావు మాట్లాడుతూ 2011 జనవరి 25 నుంచి ప్రతీ సంవత్సరం ఓటర్ల దినోత్సవం జరుపు కుంటున్నామని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని ఓటును సక్రమంగా వినియోగించుకుంటే దేశం సమగ్ర అభివృద్ధి చెందుతుందని, అందుకు ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును ఎటువంటి భయం, భీతి లేకుండా, కులం, మతం, ప్రాంతం, భాష లేకుండా లంచాలకు



లొంగకుండా నిజాయితీగా ఓటును వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పటిష్ట పరచాలని, విద్యార్థులు ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని, ఓటు అనేది మానవుని ప్రాథమిక హక్కు అని, ఓటరుగా నమోదు చేసుకునే బాధ్యత ప్రతి పౌరుని పైన ఉందని 18 ఏళ్ల వయస్సు కలిగిన వారందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ఓటర్ల నమోదు ప్రక్రియను పెంపొందించు లక్ష్యంతో ప్రభుత్వాలు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. కార్యక్రమములో కొల్లా శంకర్, షేక్ సత్తార్, గౌతమ్ కాంబ్లే, ప్రేమ్ కుమార్, అంజి, నవీన్, రాజా వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకొని తీరుతాం

## - ఈనెల 28న ఎన్టిపిసి బంద్

## - మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పష్టీకరణ



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి, భూ నిర్వాసితులకు సరైన న్యాయం విషయంలో ఎన్టిపిసి యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరు కంటి చందర్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో సరైన ప్రకటన చేయకుండా తెలంగాణ ఎన్టిపిసి ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి జరిపే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈనెల 28న జరిగే పబ్లిక్ హియరింగ్ ను ముట్టడిస్తామని, అదే రోజు ఎన్టిపిసి బందుకు పిలిపిస్తున్నామని తెలిపారు. ఎన్టిపిసి నిర్మాణం కోసం పదివేల ఎకరాలను ఈ ప్రాంతానికి చెందిన 35 మంది రైతులు ధారా దత్తం చేశారని, భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఉపాధి, పునరావాసం కల్పిస్తామని ఆనాడు ఎన్టిపిసి హామీ ఇచ్చిందన్నారు. అయితే ఎన్టిపిసి ఇచ్చిన హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. దేశానికి వెలుగులు పంచుతుందని రైతులు తమ పంట పొలాలను త్యాగం చేస్తే వారి జీవితాలను ఎన్టిపిసి చీకటిమయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొదట 2600 మెగావాట్ల ప్రాజెక్టు నిర్మించిన ఎన్టిపిసి తర్వాత తెలంగాణ ప్రాజెక్టు మరో 1600 మెగావట్ల ప్రాజెక్టును నిర్మించింది అన్నారు. ఈ తెలంగాణ ప్రాజెక్టు విస్తరణలో భాగంగా మరో 800 మెగావాట్ల 3 యూనిట్లను నిర్మించడానికి సిద్ధమైందన్నారు. రెండో దశ కింద నిర్మించే 2400 మెగా అట్ల ప్రాజెక్టుకు సంబంధించి ఈ నెల 28న ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తోందని తెలిపారు. అయితే ప్రజాభిప్రాయ సేకరణ కంటే ముందే భూ నిర్వాసితులకు ఏం న్యాయం చేస్తారని, ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి ప్రాంత ప్రజల సంక్షేమానికి ఏం చేస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రాజెక్టులలో ఎనిమిది వందల మందికి మించి పర్మినెంట్ ఉద్యోగులు లేరని, నాలుగైదు వేల మంది కాంట్రాక్టు కార్మికులే పని చేస్తున్నారని తెలిపారు. ఎన్ టి పి సి యాజమాన్యం తెలంగాణ ఎంపీపీ ప్రాజెక్టులో ఈ ప్రాంతంలోని భూ నివాసితులకు పర్మినెంట్ ఉద్యోగాలతో పాటు కాంట్రాక్టు ఉద్యోగాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్టు కార్మికుల పిల్లలు స్థానికుల కోసం కేజీ టు పీజీ ఉచిత విద్యను అందించాలని అందుకు అనుగుణంగా విద్యాసంస్థలను నెలకొల్పాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని అన్నారు. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగు ఉపాధి అవకాశాలు కల్పించాలని, సి ఎస్ ఆర్ నిధులు ఎక్కువ మొత్తంలో కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలన్నిటిపై ఎన్టిపిసి యాజమాన్యం స్పష్టమైన ప్రకటన చేసిన తర్వాతనే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పష్టం చేశారు. కాగా ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న టిఆర్ఎస్ నాయకులపై పోలీసులను ఉసిగల్పుతున్నారని, తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని చందర్ ఆరోపించారు. విలేకరుల సమావేశంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక రావు కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ కల్వచర్ల కృష్ణవేణి టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జెఎన్టియూహెచ్ విద్యార్థులతో జిఎం గుండా శ్రీనివాస్ ముఖాముఖీ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 25:** మంథని జెఎన్టియూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులతో సింగరేణి సంస్థ ఎడ్యుకేషనల్ సోసైటీ సెక్రటరీ, జిఎం గుండా శ్రీనివాస్ శనివారం ముఖాముఖీ నిర్వహించారు. కళాశాల ఆవరణలోని సెమినార్ హాల్లో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ ఎన్టిపిఎల్ లో వేల కోర్సులు ఉంటాయని, దీని సర్టిఫికెట్కు ఎంతో విలువ ఉందని తెలిపారు.అలాగే గేట్ ప్రయోజనాలను వివరించారు. డేటా స్ట్రక్చర్, అల్గాథమ్ కోడింగ్ సిస్టమ్స్, గూగుల్ సమ్మర్ ఆఫ్ కోడ్, స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజున జెండా ఎగురేసే విధానం లాంటి అంశాలను తెలిపారు. విద్యార్థులను అనేక అంశాలపై మోటివేట్ చేశారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చామనే భావన తీసేయాలన్నారు. కష్టపడితే మీలో నుంచి కలాం, సత్య నాదేళ్ల లాంటి వ్యక్తులు బయటకు వస్తారన్నారు. మీ గురించి గొప్పగా చెప్పుకునే విధంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ రమణ, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు సర్వం సిద్ధం

## కొత్త పథకాల అమలు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 25:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారుల కసరత్ ముమ్మరంగా సాగుతుంది. నాలుగు పథకాల లబ్ధిదారులను సర్వేలు గ్రామసభల ద్వారా ఎంపిక చేశారు. ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నాలుగు పథకాలను అమలు చేయనున్నారు. మండలానికొక ఒక గ్రామాన్ని ఎంపిక చేసి లబ్ధిదారులకు రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంభందించి రామగిరి మండలం లోని రత్నాపూర్ గ్రామపంచాయతీ నీ ఎంపిక చేయటం జరిగింది. లాంచింగ్ కార్యక్రమం రేపు మధ్యాహ్నం గం 1-00 కు రత్నాపూర్ రైతు వేదిక వద్ద లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని రామగిరి మండల ఎంపీడీవో శైలజ రాణి తెలిపారు.

# స్పైస్ వెజ్ కంపెనీ రాడార్ 41సీడ్స్‌తో అధిక దిగుబడి

## - మార్కెట్లో పచ్చి మిర్చి,పండు కాయ ఎండుమిరప అధిక ధర
## - మిరప వ్యవసాయ ప్రదర్శనకు 160 మంది రైతులు..
## - రైతులకు బహుమతి ప్రధానం చేస్తూ శాలువాతో సత్కరించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుదిల్ల శీను బాబు.

**మహాదేవపూర్ జనవరి 25 (ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో స్పైస్ వెజ్ సీడ్స్ కంపెనీ రాడార్ 41రకాన్ని రైతులు సాగు చేయాలి అని బాసని బాపు సూచించడం జరిగింది. రీజినల్ మేనేజర్ రామారావు డిస్ట్రిబ్యూటర్ కట్కం అశోక్ మాట్లాడుతూ స్పైస్ వెజ్ పంపని వారి రాడార్ 41 రకాని కొత్తగా పరిచయం చేస్తున్నామని గత రెండు సంవత్సరాల నుండి మూడు నాలుగు ప్రాంతాలలో శాంపిల్స్ ఇచ్చాము అని అన్నారు. మన ప్రాంతంలో మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామానికి చెందిన సబ్బాని బాపు రైతు కు శాంపిల్స్ ఇచ్చాము. మిరప వ్యవసాయ ప్రదర్శన కు చుట్టు పక్కల గ్రామాలలోని అనుభవం కలిగిన రైతులు దాదాపు 160 మంది పాల్గొన్నారు. మిరప వ్యవసాయ ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఐటీ భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు వచ్చి ఉత్తమ రైతుకు బహుమతి ప్రధానం చేస్తూ శాలువాతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ అధిక లాభాలు పొంది కుటుంబ సభ్యులతో సుఖసంతో ఉండాలని




అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం, అంబటిపల్లి గ్రామంలోని సబ్బని బాపు మిర్చి తోటలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించి, చుట్టు పక్కల ప్రాంతాల నుండి సుమారుగా 4 గ్రామాల నుండి 160మంది రైతులు క్షత్రియ ప్రదర్శనలో పాల్గొనడం జరిగింది. ఈ స్పైస్ వెజ్ సీడ్స్ వారి రాడర్ 41 మంచిగా సాగు చేసినట్లు అయితే ఎకరానికి 30క్వింటాల పైన దిగుబడితో కాయ మంచి ఆకర్షనీయమైన ముదురు ఎరుపు రంగు, చిక్కటి దగ్గరికాపు, మంచి, గింజ శాతం ఎక్కువగా ఉండి మర్కెట్లలో మంచి ధర లభిస్తుంది అని తెలిపారు. ఇంతటి చక్కటి రైతు ప్రదర్శన ప్రోగ్రాం ని విజయవంతం చేసిన రైతులందరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమాని రైతు సోదరులకు స్పైస్ వెజ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ మోతే సాంబయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఫీల్డ్ ఆఫీసర్ రత్నాకర్ రెడ్డి, జ్యోతి అగ్రి మాల్ సిబ్బంది చెన్నూరి రాజు, కదర్ల హరీష్, అంబటిపల్లి రైతులు పాల్గొన్నారు.

# ఆర్.జీ -త్రీ , ఏ.పి.ఏ ఏరియాలలో ఉత్తమ ఉద్యోగులు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 25:-** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగిందని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రామగుండం-త్రీ ఏరియా నుండి ఉత్తమ అధికారిగా ఓ.సి-టులో సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న టి.నాగేశ్వరరావు, ఉత్తమ సింగరేణియన్ గా ఓ.సి -వన్ లో హెడ్ ఓవర్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న డి.తిరుపతిరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఉత్తమ అధికారిగా డిప్యూటీ సూపరింటెండింగ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న కె.శ్రీకాంత్, ఉత్తమ సింగరేణియన్ గా ఎస్.డి.ఎల్. ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న మేకల రమేష్


THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
(A Government Company)
RAMAGUNDAM-3 & ADRIYALA PROJECT AREA
Details of Best Workmen from RG-3 and APA to be honoured on the eve of Republic Day 26.01.2025

| Best Singarenian (Central Function) | Best Singarenian (Central Function) | Best Officer (Central Function) | Best Officer (Central Function) | Best Workman | Best Workman |
|---|---|---|---|---|---|
| Sri Darandi Thirupathi Rao<br>EC No. 947587<br>Head Overman<br>OC-1, RG-3 | Sri Mekala Ramesh<br>EC No. 2914158<br>SDL/LHD Operator<br>ALP, APA | Sri T Nageswara Rao<br>EC No. 2647808<br>Supdg.Engineer(SMMC)<br>OC-2, RG-3 | Sri Sreekanth Kannepogu<br>EC No. 51865<br>Dy.Supdg.Engr(E&M)<br>ALP, APA | Sri Akunuri Suman<br>EC No. 139095<br>Fitter<br>ALP, APA | Sri Mahmad Azeed<br>EC No. 1600324<br>Multi Job Worker<br>ALP, APA |

| Best Workman | Best Workman | Best Workman | Best Workman | Best Workman |
|---|---|---|---|---|
| Sri Pabbathi Raji Reddy<br>EC No. 1240742<br>EP Operator<br>OC-1, RG-3 | Sri BURRA RAJU<br>EC No. 139126<br>Foreman (Mec/Aut)-DH<br>OC-1, RG-3 Area | Sri Kondapalli Kishan<br>EC No. 2111815<br>Conveyor Operator<br>OC-1 CHP, RG-3 Area | Sri Kathula Raju<br>EC No. 133730<br>Foreman (Mec/Aut)-DH<br>OC-2, RG-3 | Sri Satram Sammaiah<br>EC No. 881626<br>General Mazdoor(HEMM)<br>OC-2, RG-3 |

ఎంపికయ్యారని తెలిపారు. వీరిని కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో జరిగే ప్రధాన వేడుకల్లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతుల మీదుగా సన్మానిస్తారని తెలిపారు. అదే విధంగా రామగుండం -త్రీ ఏరియా నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఓ.సి-వన్ లో ఇ.పి.ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న పి.రాజిరెడ్డి, ఫోర్ మెన్ (మెకానికల్ ) గా విధులు నిర్వహిస్తున్న బుర్ర రాజు, సి.హెచ్.పి. లో కన్వేయర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న కె.కిషన్, ఓ.సి-టు లో జనరల్ మజ్దూర్(హెమ్) గా విధులు నిర్వహిస్తున్న సత్రం సమ్మయ్య, ఫోర్ మెన్ (మెకానికల్) గా విధులు నిర్వహిస్తున్న కత్తుల రాజు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఫిట్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఆకునూరి సుమన్, మల్టీ జాబ్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న మొహమ్మద్ అజీద్ ఎంపికయ్యారని, వీరిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న ఏరియా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఆర్జీ-త్రీ జి.యం నరేంద్ర

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 25:** స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను శనివారం రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు పరిశీలించారు. వేడుకలలో భాగంగా నిర్వహించనున్న పరేడ్, ఉత్తమ ఉద్యోగుల సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాల కోసం సివిల్, సెక్యూరిటీ, ఎలక్ట్రికల్, పర్సనల్ విభాగాల ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి పలు సలహాలు, సూచనలు అందించారు. వేడుకల్లో పాల్గొననున్న వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేసి వేడుకలు



విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం గుంజపడుగు రఘుపతి, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరొద్దీన్, ఫారెస్ట్ ఆఫీసర్ కళ్యాణ్, అధికారులు గుర్రం శ్రీహరి, కోల శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న వారంటే అధికారులకు ఎందుకంత వివక్ష

**- ర్యాగ్ పిక్కర్స్ ను మునిసిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులుగ గుర్తించి నెలకు 15వేల వేతనాలు ఇవ్వాలి - శానిటేషన్ సూపర్వైజర్ల, వర్క్ ఇన్స్పెక్టర్ల పెండింగ్ వేతనాలు వెంటనే మంజూరు చేయాలి - కొంతమంది అధికారులు సిబ్బందిని ఇబ్బంది పెడుతు రాక్షస ఆనందం పొందుతున్నారు - స్పెషల్ ఆఫీసర్ గా జిల్లా కలెక్టర్ కొనసాగాలి: మద్దెల దినేష్**

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రామగుండం నగర పాలక సంస్థలో పారిశుద్ధ్య విభాగం అంటేనే మొదటి నుండి అన్నిట్లో ఒక ప్రత్యేకత ఉందని ఒక పట్టణం కాని ఒక నగరం కాని సుందరంగా కనపడాలంటే నిద్ర లేచినప్పటి నుండి మొదలు రోడ్లపైకి వచ్చి పని చేసే పారిశుధ్య కార్మికులు పడరాని కష్టాలు పడుతున్నారని చెప్పుకోలేని బాధతో ఇబ్బంది పడుతున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు. పారిశుద్ధ్య విభాగంలో దాదాపు 120మందికి పైగ ర్యాగ్ పిక్కర్స్ 23 సంవత్సరాల నుండి పనిచేస్తూ ఇంటి ఇంటికి తిరిగి చెత్త సేకరిస్తే ఇంటికి కేవలం 40 రూపాయాలు ఇస్తే అంత కలిసి కేవలం నాలుగు వేల జీతం ఇస్తే ఎం సరిపోతుంది అని ప్రశ్నించారు. రోజుకు రోజు కు ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర సరుకులు ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాల్సింది పోయి ఉన్న జీతాలు కూడ సరిగా రాక వారికీ కుటుంబ పోషణ భారంగా మారిందని కావున వారికీ 15 వేల జీతభత్యలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇకపోతే పరిశుద్ధ్య విభాగంలోని సూపర్ వైజార్ల, వర్క్ ఇన్స్పెక్టర్ల జీతాలను కావల్సుకొని ఒక్కరిద్దరు అధికారులు అధికార పార్టీ నేత చెప్పాడంతో సంక్రాంతి పండగ కు కూడ జీతాలు ఇవ్వకుండా నిలిపివేయడంతో పండగ కూడా కుటుంబ సభ్యులతో చేసుకోలేని విధంగా అయిందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఒకరిద్దరు అధికారులు నియంతల వ్యవహారిస్తూ క్రింది స్థాయి సిబ్బందిని అసలు మనుషుల లా కూడ చూడకుండా వ్యవహరించడం శోచనీయం అన్నారు. రామగుండం నగర పాలక సంస్థకు స్పెషల్ ఆఫీసర్ గా కలెక్టర్ కొనసాగితే ప్రజలకు అన్ని రకాలుగా పనులు అవుతయని ప్రజల నమ్మకం అన్నారు. ఇప్పటికైనా అధికారుల తిరు మార్చుకొని సూపర్వైజర్లకు , వర్క్ ఇన్స్పెక్టర్లకు పెండింగ్ జీతాలు ఇవ్వాలని ర్యాగ్ పిక్చర్స్ 15వేల జీతాలు అమలు చేయాలని దినేష్ డిమాండ్ చేసారు.



# ధర్మపురి పర్యటనకు రావాలని మంత్రిని కోరిన బీజేపీ నాయకులు



**ధర్మపురి, జనవరి 25, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పర్యటనకు రావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ని ధర్మపురి మండల బీజేపీ నాయకులు కోరారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్‌ని శనివారం మర్యాద పూర్వకంగా తన కార్యాలయంలో కలిసి ధర్మపురి పర్యటన కు రావాల్సిందిగా కోరినట్లు వారు తెలిపారు. దానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని త్వరలోనే బండి సంజయ్ తప్పక ధర్మపురి పర్యటన కు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటన లో బీజేపీ ధర్మపురి మండల మాజీ అధ్యక్షులు సంగేపు గంగారాం, మండల నాయకులు గాజుల రామదాసు, నార్లవిజయ్, సామల మధుకర్,గోలసంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- హరివర్ధన్ రెడ్డి**





**కూకట్ పల్లి జనవరి 25 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య తోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ లు అన్నారు. కెపిహెచ్బి కల్చరల్ వెల్ఫేర్ అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి వాలీబాల్ టోర్నమెంట్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హరివర్ధన్ రెడ్డి, బండి రమేష్ హాజరై టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసంతో పాటు శారీరక దృఢత్వానికి కూడా తోడ్పడతాయని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి టోర్నమెంట్లు జరగాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిని అభినందించారు.

# ముత్తారంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు




**ముత్తారం.జనవరి.25.(ది క్రైమ్ న్యూస్):**ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఎన్.సి.సి కోఆర్డినేటర్ రాజేశం ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ సుమన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రాథమిక హక్కు అయిన ఓటును నిజాయితీగా వేయాలని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం విద్యార్థులతో కళాశాల నుండి అడవిశ్రీరాంపూర్ చౌరస్తా వరకు ఓటు హక్కు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమన్,ఎంపీడీవో సురేష్,డిటి మహ్మద్ షరీఫ్,కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జిఎల్న్ రావు,సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్,గిర్ధావర్లు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ప్రయాణికులకు ఆర్టీసీ బస్టాండ్లలో మెరుగైన సౌకర్యాలు అందే విధంగా కృషి చేయాలని ఆర్టీసీ కరీంనగర్ ఈడి ఖుస్రోశాఖాన్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. శనివారం తొరూరు బస్టాండ్ ను తనిఖీ చేశారు. అనంతరం బస్టాండ్ లో స్టాల్స్, లంచ్ రూము, బస్ ఎంక్వయిరీ రిపోర్టు పరిశీలించారు. బస్టాండ్ ను శుభ్రంగా ఉంచిన డిఎంని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకుఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేసి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం పద్మావతి, ఎస్టిఐ రజిత రెడ్డి, ఎంఎఫ్ విజయ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి

## • జి.యంలు నరేంద్ర సుధాకరరావు, కొప్పుల వెంకటేశ్వర్లు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 25:** సింగరేణి సంస్థ యాజమాన్యం ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సి.ఇ.ఆర్. క్లబ్ లో 2024-25 సంవత్సరానికి గాను నిర్వహించిన క్రీడా వార్షికోత్సవ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ప్రతి సంవత్సరం ఉద్యోగులకు వివిధ రకాల ఆటల పోటీలతో పాటు, సాంస్కృతిక పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉద్యోగులకు శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం కలిగించడం కోసం క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు. క్రీడలతో క్రమ శిక్షణ కూడా పెరుగుతుందన్నారు. కావున యువ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సింగరేణి సంస్థలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులు చాలా మంది ఉన్నారని, వారి ఎదుగుదల కోసం సంస్థ యాజమాన్యం మంచి శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తుందన్నారు. ప్రతి క్రీడాకారుడికి నిత్య సాధన అవసరమని, సాధనతోనే విజయాలు వరిస్తాయని అన్నారు. క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమని, ఓడిపోతే నిరుత్సాహ పడకుండా, ఓటమే గెలుపుకు తొలి మెట్టుగా భావించి ముందుకెళ్లాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఉద్యోగి వ్యాయామానికి, క్రీడలకు ప్రాధాన్యతనిచ్చి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలన్నారు. కోల్ఇండియా స్థాయి, కంపెనీ స్థాయి, రీజినల్ స్థాయి పోటీలలో రాణించి విజేతలుగా నిలిచిన ఉద్యోగులందరికీ అభినందనలు తెలియజేశారు. మహిళా ఉద్యోగులు కూడా ఉత్సాహంతో క్రీడలలో పాల్గొనడమే కాకుండా, కోల్ ఇండియా స్థాయిలో రాణించడం సంతోషకరమన్నారు. క్రీడా స్ఫూర్తితో పాటు నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.వెంకటరమణ, ఎస్వోటుజియం జి.రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి వి.సునీల్ ప్రసాద్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహరెడ్డి, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.










# ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో లక్ష డప్పుల 'లాంగ్ మార్చ్' కు సిద్ధం కండి

## - సామాజిక న్యాయం కోసం మాదిగలు ఇతర కులాలు ఉప్పెన లా కదులుదాం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 25:** ఏబిసిడి వర్గీకరణకు బిసి, ఓసి మైనారిటీల సంఘీభావ రౌండ్ టేబుల్ సమావేశం మంథని ఫ్రెండ్స్ క్లబ్ లో నిర్వహించిన మంథని సామ్యేల్ మాదిగ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా మాదిగ, ఇతర కులాలకు తీరని ద్రోహం, మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం తో తాడోపేడో తేల్చుకోవడానికి జరుగుతున్న లక్ష డప్పుల 'లాంగ్ మార్చ్'ప్రపంచచరిత్రలో మునుపెన్నడూ జరగని అతిపెద్ద సాంస్కృతిక ఉద్యమం అని గుర్తు చేస్తున్నాం. ముప్పై ఏండ్లుగా సామాజిక న్యాయం కోసం మాదిగలు చేస్తున్న పోరాటానికి అన్ని కులాలు తమ సంఘీభావం ప్రకటించడమే కాకుండా పాలుపంచు కుంటున్నాయని ఇకనైనా స్వార్థపరుల మాటలు నమ్మకుండా ఫిబ్రవరి 7 లోగా ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కై ఫిబ్రవరి7 న హైదరాబాద్ లో లక్షడప్పులు వేల గొంతులు తో భూమి ఆకాశం దద్దరిల్లేలా ప్రపంచానికే మాదిగల గోడు వినబడేలా మహోత్తర ప్రదర్శన జరగబోతోందని గుర్తు చేస్తున్నాం.చెప్పులు కుట్టిన చేతులే చరిత్ర తిరగరాస్తాయని తెలియ చేస్తున్నాం అని వర్గీకరణ వ్యతిరేక శక్తులకు ఈ సభ ఒక చెంప పెట్టు గా ఉండబోతుందని ఏ బి సి డి వర్గీకరణకు సంఘీభావంగా మద్దతు ప్రకటించిన మంథని బిసి ఓసి మైనారిటీ సంఘాల నాయకులకు ఈ సందర్భంగా పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంథని సామ్యూల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మంథని చందు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్థానిక రెడ్డి సంఘం నాయకులు మూల పురుషోత్తం రెడ్డి, రిటైర్డ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి రాజయ్య, బీసీ సంఘం నాయకులు కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్, స్వర్ణకార సబ్బని సంతోష్, ముదిరాజ్ సామల అశోక్, పద్మశాలి బెజ్జంకి దిగంబర్, స్వర్ణకార కావేటి సమ్మయ్య, పూసల మేదరబోయిన కిషన్, యాదవ సంఘం మంథని సాయి నాయి బ్రాహ్మణ సంఘం గుడ్ల గురువేష్ పూసల సంఘం బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు కొండల మారుతి, మైనారిటీ నాయకులు అజీమ్ ఖాన్, షరీఫుద్దీన్, ఎమ్మార్పీఎస్ నాయకులు మంథని సత్యం, బూడిద తిరుపతి, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్, ముత్యాల లింగయ్య, మంథని లింగయ్య, నాగేల్లి మహేష్, పోయిల సుమన్, కన్నూరి ఓదెలు, పోయిల తిరుపతి, నాగేల్లి జానీ, పొట్ల రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఆరెపల్లి నాగరాజ్, డప్పు కళాకారుల బృందం డివిజన్ అధ్యక్షుడు విరుగురాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ఓటు ప్రజాస్వామ్య సమాజంలో అత్యంత శక్తివంతమైందని ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్ అన్నారు. యువజన అధికారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం, వరంగల్ జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్ ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని సమతా డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటింగ్ సిస్టం పైన క్విజ్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన బి. శ్రీజ, ఎం.భవాని, కె.రచన, ఎస్ ప్రవళిక, ఎం. హర్షిత, పి.మహేష్, బి. మహేష్, సిహెచ్ రచన, బి మధులత, ఎం హర్షిత లకు కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పంచదాయిల ఆత్మీయ సమ్మేళనం

## - విశ్వబ్రాహ్మణుల ఐక్యతను సమాజానికి చాటి చెప్పాలి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ఆచార వ్యవహారాలు సంప్రదాయాలు , సంస్కృతి పరిరక్షణలో విశ్వబ్రాహ్మణ పురోహితులు సనాతన ధర్మ పరిరక్షణలో విశ్వబ్రాహ్మణ వేద పండితులు విశ్వబ్రాహ్మణ ఆచార వ్యవహారాలు సంప్రదాయాలు , సంస్కృతి పరిరక్షణలో అనాది నుండి విశ్వబ్రాహ్మణ పంచదాయిలు విశేష కృషి చేస్తూన్నారని అష్టవదాని పీఠాధిపతులు వాస్తు పండితులు వేద పండితులు అన్నారు. తొర్రూర్ మండల కేంద్రంలో పురోహిత అర్చక సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక తొర్రూర్ లోని తిరుమల ఫంక్షన్ హాల్ లో 'విశ్వబ్రాహ్మణ వేదవిద్యాన్మహాసభ, పంచదాయిల ఆత్మీయ సమ్మేళనం' కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వబ్రాహ్మణ అష్టావదాని,పీఠాధిపతులు వాస్తు పండితులు వేద పండితులు మాట్లాడుతు.. దేశంలో సనాతన ధర్మ పరిరక్షణలో విశ్వబ్రాహ్మణ వేద పండితులు ప్రధాన భూమిక పోషిస్తున్నారు.సనాతన వైధిక బ్రాహ్మణులైన విశ్వబ్రహ్మణులు వేద శాస్త్రాలను అభ్యసించాలన్నారు. విశ్వబ్రాహ్మణ వేద పండితులు, విశ్వబ్రాహ్మణ పంచదాయిలు విద్యా వైజ్ఞానిక, సామజిక, ఆర్థిక, రాజకీయ పరంగా ఎదగాలన్నారు.. ఈ సందర్బంగా తొర్రూర్ మండల పురోహిత అర్చక సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వతపస్వి. అష్టావధాని బ్రహ్మశ్రీ రామడుగు నరసింహాచార్య స్వామి గారు. సభ అధ్యక్షులు ఇటికేల విశ్వ ప్రకాశచార్యులు. బొల్లోజు రత్నమాచార్యులు. కల్లూరి నాగేంద్రచార్యులు. గుండోజు నాగర్జునచార్యులు. కారెంపూడి కృష్ణమూర్తి సిద్ధాంతి. ఇడమకంటి జనార్ధనశివచార్యులు. అత్తలూరి బాలశంకర శాస్త్రి. ఎర్రోజు లక్ష్మణాచార్యులు. తాడూరి మోహనాచార్యులు. కందుకూరి వెంకటసత్య బ్రహ్మచార్యులు. దూదికట్ల ప్రకాశచార్యులు. ఆకోజు రామ్మోహనాచార్యులు. కల్లూరి ఈశ్వరీ దేవి శ్రీధరాఆచార్యులు. మారోజు సదానందాచార్యులు. సనాతనాచార్యులు. పాల్గొన్నారు. తొర్రూరు మండలం విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘ గౌరవ అధ్యక్షులు పూసాల కరుణాకరాచార్యులు.అధ్యక్షులు రామగిరి విక్రమ్ శర్మ. ప్రధాన కార్యదర్శి రాగి ఈశ్వర్ ప్రసాద్. కోశాధికారి ఇటికెల రాజేంద్రప్రసాదా చార్యులు. ఉపాధ్యక్షులు జగదీశ్వర ఆచార్యులు. దాసరోజు రామాచార్యులు సహాయ కార్యదర్శి పబ్బోజు ప్రవీణ్ శర్మ. గౌరవ సలహాదారులు యెదులపురం సోమేంద్రచార్యులు. ముత్తోజు శంకరాచార్యులు, రామగిరి భాస్కర్. వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరోజు హృతిక్ శర్మ విశ్వబ్రాహ్మణ పంచదాయిలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# లారీ ఢీకొని యువకుడి మృతి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి వద్ద రాజీవ్ రహదారి పై లారీ ఢీకొని గట్టు సంపత్ (24)అనే యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మండలంలోని పర్లపల్లికి చెందిన గట్టు సంపత్ కరీంనగర్ వెళుతున్న క్రమంలో కొత్తపల్లి వద్ద రోడ్డు దాటుతుండగా కరీంనగర్ నుండి హైదరాబాద్ వెళ్ళే లారీ వేగంగా ఢీకొట్టడంతో లారీ టైర్ల కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు.స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఘటనకు సంబంధించి మృతుని సోదరుడు గట్టు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తాండ్ర వివేక్ తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

## - నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం.!

## - రామగిరి తహసీల్దార్ రాంచందర్ రావు





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 25:** పోలింగు రోజున ఓటు లేదని బాధపడటం కంటే ముందుగానే నమోదు చేసుకుంటే ఎన్నికలలో మంచి పాలకులను ఎన్నుకోవచ్చునని రామగిరి తహసీల్దార్ రాంచందర్ రావు అన్నారు.మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగిరి తహసీల్దార్ రాంచందర్ రావు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఆవరణలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేశారు.అలాగే విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు స్వేచ్ఛగా బాధ్యతగా పౌరులే దరఖాస్తు చేసుకొని ఓటరుగా జాబితాలో చేరి ఎన్నికలలో వినియోగించుకునే అవకాశాన్ని ఇచ్చింది. దీనిపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు ఏటా జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్య మనుగడలో కీలకమైన ఓటు ద్వారా సమ్మర్ధ పాలకులను ఎన్నుకునే అవకాశం ఉంది. 18 ఏళ్లు నిండిన పౌరులందరూ ఓటు హక్కు అర్హులు, అర్హత ఉన్న వారందరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ రమణ, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్, ఆరలు మహేశ్ బాబు, మానస, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## • గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి టి శ్రీనివాసరావు

**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని మార్కండేయ కాలనీలోని నారాయణ పాఠశాలలో శనివారం రోజు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం సుప్రీంకోర్టు , హైకోర్టు ఆదేశాల మెరకు గోదావరిఖని మండల లీగల్ సర్వీసు అథారిటి వారు నిర్వహించడం జరిగింది. ఇట్టి కర్యక్రమాలో అడిషనల్ డిస్టిక్ అండ్ సెషన్స్ జడ్జ్, టి. శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి, నారాయణ పాఠశాలలో హాజరయిన విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయలకు తల్లిదండ్రులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ విధ్యార్థులు విద్యార్థుల దశలో క్రమ శిక్షణతో మెలిగి, మంచిగ చదువుకొని తల్లిదండ్రులకి, స్కూల్ కి, సమాజానికి మంచి పేరు తీసుకు రావాలని, అదే విధంగా చెడు అలవాట్లకి దూరంగా ఉండాలని, ఏదైన అమ్మాయిలకి సమస్య ఉంటె షీ టీం లేదా 100 కి కాల్ చెయ్యాలని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో నారాయణ హై స్కూల్ ప్రిన్సిపల్ రజనీతో




పాటుగా సీనియల్ న్యాయవాదులు గుడికందుల భూమయ్య, సోషల్ వర్కర్ (ఎం ఎల్ ఎస్ సి)మిట్టపల్లి శంకర్ తో పాటుగా నారాయణ పాఠశాల అకాడమిక్ డీన్ గర్రెపల్లి ఆంజనేయులు, ఏవో శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లు సౌభాగ్య, రమాదేవి, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ ఇమ్రాన్, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బిజెపి ఎన్నికల ప్రచారాన్ని తలపించిన అభివృద్ధి సభ...

## - కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతోనే స్మార్ట్ సిటీ అభివృద్ధి జరిగింది
## - విలేఖరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, జనవరి25(ది క్రైమ్ న్యూస్):** జండాలు పక్కకు పెడుదాం అభివృద్ధి జండా పడుదాం అన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, కరీంనగర్ నగర ప్రజలను తప్పుదోవ తెరలేపాడని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిఆరోపించారు.నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలపై ఫైర్ అయ్యారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో శుక్రవారం నిర్వహించిన అభివృద్ధి సభలో జెండాలను పక్కనపెట్టి అభివృద్ధి ఎజెండాగా పనిచేస్తామని చెప్పిన సంజయ్, బిజెపి ఎన్నికల ప్రచార సభ మాదిరిగా నగరంలో ఫ్లెక్సీలు కట్టి, హోర్డింగులతో నింపడమే నిదర్శనం అన్నారు. ఎంపీగా ఉన్నప్పుడు బండి సంజయ్ కి అభివృద్ధి గుర్తుకు రాలేదని స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అకస్మాత్తుగా నగర ప్రజలపై సవతి తల్లి ప్రేమను మొలకపోసినట్టు ఇప్పుడు అకస్మాత్తుగా జ్ఞానోదయం కలగడం హాస్యాస్పదమన్నారు. సభ సక్సెస్ అయిన, సంజయ్ సఫలం కాలేదని చెప్పారు. సుమారు 800 కోట్ల రూపాయలతో స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు జరగగా ఇందులో కేంద్రం వాటా 50% రాష్ట్ర ప్రభుత్వ వాటా 50 శాతం ఉంటుందని కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే స్మార్ట్ సిటీ అభివృద్ధి జరిగి నట్టు ప్రజలను కేంద్రమంత్రిగా ఉన్న బండి సంజయ్ మభ్యపెట్టడం సిగ్గుచేటు అన్నారు.



కేంద్ర మంత్రిగా ఉన్న సంజయ్ కి ఇప్పటికే నా చిత్తశుద్ధి ఉంటే ఒక్క పనైనా కరెక్ట్ గా చేసి పూర్తి చేయాలని సవాల్ విసిరారు. 800 కోట్లలో 400 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య వాటా లేదా అని ప్రశ్నించారు. మొన్నటికి మొన్న స్మార్ట్ సిటీ పనులను వేగవంతం చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా డబ్బులను విడుదల చేసిన విషయాన్ని నరేందర్ రెడ్డి గుర్తు చేశారు. ప్రోటోకాల్ అంశంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి నిర్మిత పనికి రాదని చేయి మాదే కన్ను మాదే కాబట్టి ఇది మరోసారి పునరావృతం కాకుండా జిల్లా అధికార యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఇది సున్నితమైన హెచ్చరికగా భావించాలన్నారు. ఎవరో చెప్పారని రాష్ట్ర మంత్రుల విషయంలో, ప్రోటోకాల్ అంశంలో జిల్లా అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజా పాలన గ్రామ సభలపై ప్రతిపక్షాలు నిరాధారమైన ఆరోపణలు చేయడం చూస్తుంటే కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టుందని ఎద్దేవ చేశారు ఉనికిని చాటుకునేందుకే బిజెపి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు గత 10 ఏండ్లుగా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు రైతు కూలీలకు భరోసాను, ఆనాడు అధికారం లో ఉన్న బి ఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి సంక్షేమ పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తుండడంతో ప్రజలు పెద్ద ఎత్తున గ్రామసభలకు హాజరవుతున్నారని దరఖాస్తుల స్వీకరణలో స్వల్పంగా లోటుపాట్లు చోటు చేసుకుంటే దాన్ని భూతద్దంలో పెట్టి చూడటం ప్రతిపక్షాల బుద్ధిహీనత్వానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు బతికి ఉన్నాయని తెలిసేందుకే రేవంత్ రెడ్డి సర్కారు ను విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ చేయూత పథకాలకు దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియని ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మండల పరిషత్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులకు ప్రజలు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ప్రజలు దరఖాస్తులు పెట్టే అంశంలో ఆందోళన చెందవద్దని ప్రతిపక్షాల మాటలను నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, నర్సి రెడ్డి, తమ్మిడి ఎజ్రా, కుర్ర పోచయ, కీర్తి కుమార్, కొట్టె ప్రభాకర్, అజయ్,మసుమ్, ఖలీల్, భారీ, బషీర్, సాయిరాం, అస్తపురం తిరుమల, ఊరడి లత,షబానా, రజిత రెడ్డి, జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాహశీల్దార్ బండి రాజేశ్వరి ఆధ్వర్యంలో

# జాతీయ ఓటరు దినోత్సవం

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలకేంద్రలో దేశంలోని ఓటర్లను ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న నిర్వహీంచే జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలను శనివారం తహశీల్దార్ బండి.రాజేశ్వరి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా పరిషత్ పాఠశాల నుండి తూర్పు దర్వాజ వరకు విద్యార్థులు, మండల అధికారులు ఉపాద్యాయులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించగా ప్రదాన కూడలి వద్ద అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులతో తహశీల్దార్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ రాజేశ్వరి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుదమని దాన్ని హక్కుగా భావించి 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఓటు హక్కును ఎక్కవ సార్లు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్ గసికంటి ఐలయ్య,ఉండింటి లక్ష్మయ్య,లింగాల రాజయ్య,రొడ్డ పోచయ్య లను తహశీల్దార్ రాజేశ్వరి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయభ్ తాహశీల్దార్ సమ్మయ్య, ఎంఈవో మదుసూదనాచారీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస్.ఆర్ఐ లు సత్తీష్, ఫయాజ్, రికార్డు అసిస్టెంట్ బాపుదేవ్, జూనీయర్ అసిస్టెంట్ లు వీరేందర్, శారద, హజార్, అటెండర్ ప్రమీల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





# ఇన్సూరెన్స్ అవగాహన ర్యాలీ




**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** టాటా ఎఐసి లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక అడ్డగుంటపల్లి ఆర్యవైశ్య భవనం వద్ద ఈ ర్యాలీని జిల్లా ఆపోప అధ్యక్షులు కొమురవెల్లి సుధాకర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వేణుశెట్టి నటరాజశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణారెడ్డి సౌజన్యంతో సుమారు 100 మంది టాటా లైఫ్ ఇన్సూరెన్స్ లీడర్లు, ఏజెంట్లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య భవనం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అడ్డగుంటపల్లి, కళ్యాణ్ నగర్, లక్ష్మీ నగర్, రీగల్ షూమార్ట్ మీదుగా ప్రధాన చౌరస్తా వరకు కొనసాగింది. లైఫ్ ఇన్సూరెన్స్ ఆవశ్యకతను వివరిస్తూ ఈ ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా రామగుండం క్లబ్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు, ఐఎంఏ రామగుండం అధ్యక్షులు డాక్టర్ క్యాస శ్రీనివాస్, లయన్స్ క్లబ్ కోలేటి శ్రీనివాస్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్, టెంట్ హౌస్ అధ్యక్షులు లింగమూర్తిలతోపాటు ట్రాఫిక్ ఎస్ఐ హరిశేఖర్ పాల్గొన్నారు. అలాగే ట్రాఫిక్ ఎస్ఐ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ వీరస్వామి, చంద్రశేఖర్, ఆదర్శ కుమార్, వర్మ, లీడర్ శాంతి, సృజన్, శ్రీకాంత్, రాజు, రామ్మూర్తి, విక్రమ్, అనిల్, చంద్ర ప్రకాష్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీకి పట్టిన శని వదిలింది

## - గుంజపడుగు హరిప్రసాద్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



**కరీంనగర్ టౌన్, జనవరి25(ది క్రైమ్ న్యూస్):** మేయర్ సునీల్ రావు బిఆర్ఎస్ పార్టీని వదలి బిజెపి లో చేరడం ద్వారా కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీకి పట్టిన శని వదిలిందని ఈరోజు జరిగిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరిప్రసాద్ అన్నారు.కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఎదిగి అక్కడ కూడ మోసం చేసి బిఆర్ఎస్ పార్టీ చేరిన సునీల్ రావును మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ పార్లమెంట్ సభ్యులు ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ గార్ల వద్ద నమ్మకంగా ఉండి పదవులు పోంది పదవీకాలం ముగియగానే నిన్నటికదా బిజెపిని తిట్టిన సునీల్ రావు తన పదవీకాలం ముగియగానే తన మీద ఉన్న కేసుల భయంతో బిజెపిలో చేరుతున్నారు. సునీల్ రావు బిజెపిలో నేడు అధికారికంగా మాత్రమే ఈరోజు చేరుతున్నాడు కానీ వారు గత పార్లమెంట్ ఎన్నికల సమయంలోనే సునీల్ రావు బిజెపి పార్టీ ఎంపి అభ్యర్థి అయిన బండి సంజయ్ తో చీకటి ఒప్పందం చేసుకుని సునీల్ రావును మేయర్ స్థానంలో కూర్చోబెట్టిన బోయినపల్లి వినోద్ కుమార్ గారినే వెన్నుపోటు పొడిచిన చరిత్ర సునీల్ రావుకే దక్కింది ఉసరవెళ్ళి కూడ సిగ్గు పడే విధంగా ప్రొద్దు తిరుగుడు పువ్వును కూడ మించిపోయి తన స్వలాభం కోసం అధికారం ఎక్కడ ఉండే అక్కడ వలిపోయే సునీల్ రావు బిజెపిలో కూడ ఎక్కువ కాలం ఉండడు అయిన రాజకీయ చరిత్రనే వెన్నుపోటులతో మొదలైంది. జగపతిరావు దగ్గర నుండి మొదలు పెడితే వినోద్ కుమార్ వరకు ఒక డజను మంది నాయకులను వెన్నుపోటు పొడిచిన చరిత్ర సునీల్ రావు కు ఉంది.గత అసెంబ్లీ ఎన్నికలలో గంగుల కమలాకర్ ను కూడ స్నేహితుడు అనికూడ చూడకుండా అసెంబ్లీ ఎన్నికలలో ఓడించటానికి ప్రయత్నం చేసిన చరిత్ర సునీల్ రావుదే. ఇప్పుడు మాత్రం బిఆర్ఎస్ పార్టీలో ప్రతి నాయకుడు, పార్టీ కార్యకర్తలు చాలా సంతోషంగా ఉన్నారు ఎందుకంటే ఈరోజు కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీకి పట్టిన శని వదిలిందని వారు సంబరాలు చేసుకునే పరిస్థితి వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

## - కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 25:-** ప్రతి ఉద్యోగి బాధ్యతగా విధులు నిర్వహించాలని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి అన్నారు. శనివారం తహసీల్ కార్యాలయంలో రొంపి కుంట అంగన్వాడి టీచర్ గుమ్మడి శారదకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఆమె విధులతోపాటు ఇతరత్న కార్యక్రమాలైనా అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీలు రోపికుంటలో నిర్వహించి గెలుపొందిన వారికితహసిల్దార్ వాసంతిచేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అలాగే జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా బిఎల్ ఓ గా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందజేశారు. ప్రతి ఉద్యోగి విధుల పట్ల చురుకుదనం చూయించాలని పేర్కొన్నారు. శారదకు ప్రశంసా పత్రం రావడం పట్ల పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ సతీష్ ,గిర్ధవార్ స్రవంతి, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాసాబ్‌లో నా పాత్రను ఊహించలేరు

### నిధి అగర్వాల్

నిధి అగర్వాల్.. ప్రస్తుతం రెండు బడా సినిమాల్లో హీరోయిన్‌గా చేస్తుంది. ఈ అమ్మడు ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఒకే ఒక్క హిట్ అందుకుంది. సవ్యసాచి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. కానీ ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ తో జతకట్టింది. అఖిల్ హీరోగా నటించిన మిస్టర్ మజ్ను సినిమాలో హీరోయిన్ గా చేసింది కానీ ఈ సినిమా కూడా దారుణంగా నిరాశ పరిచింది. ఈ సినిమా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడి కెరీర్ కష్టమే అని అనుకున్నారు కొందరు. కానీ అదే టైం లో గ్లామర్ గేట్లు ఎత్తేసింది ఈ భామ. పూరిజగన్నాథ్ డైరెక్షన్ లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో భారీ హిట్ అందుకుంది. ఈ సినిమాలో నటనతో పాటు తన అందంతోనూ ప్రేక్షకులను కవ్వించింది ఈ వయ్యారి. ఆతర్వాత తిరిగి ఫ్లాప్స్ పలకరించాయి. వరుస ఫ్లాప్స్ తో సతమతం అవుతున్న ఈ అమ్మడు ఇప్పుడు రెండు బడా సినిమాలను లైనప్ చేసింది. వాటిలో ఒకటి ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్, మరొకటి హరిహరవీరమల్లు. తాజాగా నిధి ప్రభాస్ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రేక్షకులు ఎక్కువగా నా నుంచి గ్లామర్ పాత్రలు ఆశిస్తారు. నేను కూడా అలాంటి పాత్రలే ఎక్కువగా చేస్తానని భావిస్తారు. రాజాసాబ్‌తో ప్రజలు నాపై ఉన్న ఈ అభిప్రా యాన్ని మార్చుకుంటారని చెప్పుకొచ్చింది. రాజా సాబ్ సినిమాలో నా పాత్ర అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఇందులో నా పాత్రను ప్రేక్షకులు ఊహించలేరు అని చెప్పుకొచ్చింది నిధి అగర్వాల్.





## మా అమ్మకు హార్ట్‌స్ట్రోక్ రాలేదు

### బాగానే ఉంది : దిల్‌రాజ్

ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇంట్లో ఐటీ దాడుల నేపథ్యంలో అతడి తల్లి అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై మీడియా ముందు స్పందించారు దిల్ రాజు. ఐటీ దాడులు జరుగుతున్న క్రమంలో నేను అధికారులతో ఉండగా.. ఈ నెల 19న అమ్మకి దగ్గు, జలుబు ఎక్కువయ్యి ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది ఉండడంతో ఆసుపత్రికి వెళ్లి ట్రిట్‌మెంట్ తీసుకొని ఇంటికి వచ్చింది. అయితే ఇంటికి వచ్చిన అనంతరం సడన్‌గా దగ్గు ఎక్కువ అవ్వడంతో మళ్లీ వెంటనే ఆసుపత్రికి తరలించాం. కానీ ఈ విషయంలో కొన్ని మీడియా ఛానల్స్ ఆమెకి హార్ట్ ఎటాక్ అని.. ఇంకెదో అని రాశారు. అవేం లేవు. ఆమె ప్రస్తుతం బాగానే ఉంది. ప్రస్తుతం ఆమె వయస్సు 81 ఏండ్లు. రెండు రోజులు ఆసుపత్రిలో ఉంది. ఇప్పుడు డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వస్తున్నారు. లంగ్స్ ఇన్ఫెక్షన్ పెరగడం వలన దగ్గు ఎక్కువ అయ్యింది తప్ప ఇంకేం కాలేదు. మీడియాకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్న తప్పుడు వార్తలను ప్రచారం చేయకండి అంటూ దిల్ రాజు తెలిపాడు.



## ఆకట్టుకుంటున్న అదితి ఫొటోలు

స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫెమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఆతర్వాత మరోసారి అక్కినేని హీరో అఖిల్ టైహో జతకట్టింది.స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ చిన్నది నటిగా, నిర్మాతగా, అలాగే గాయినిగాను చాలా ఫెమస్ అయ్యింది. ఇక ఈ బ్యూటీ తెలుగు, తమిళ్ సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. హీరో కార్తీ నటించిన తమిళ చిత్రం విరుమాన్ సినిమా ద్వారా హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది ఈ భామ. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. అలాగే నటన పరంగా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. అలాగే శివకార్తికేయన్ హీరోగా నటించిన మహావీరన్ సినిమాలోనూ హీరోయిన్ గా చేసింది. ఈ సినిమానే తెలుగులో మహావీరుడుగా రిలీజ్ అయ్యింది. కానీ ఈ సినిమా అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఇక ఇప్పుడు భైరవం అనే సినిమాతో రాబోతుంది. టాలీవుడ్ యంగ్ హీరోలు, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ నటిస్తున్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది అదితి శంకర్. కాగా సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. బ్లాక్ కలర్ డ్రస్ లో మైండ్ బ్లాక్ చేసింది ఈ అమ్మడు. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. భైరవం బ్యూటీ భలే ఉందే.. అని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.

## డిస్ట్రిబ్యూటర్‌ను పెళ్లి చేసుకున్న బిచ్చగాడు హీరోయిన్

కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోనికి ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే. వైవిధ్యమైన పాత్రలు, విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించిన విజయ్.. హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగా, సంగీత దర్శకుడిగా, గాయకుడిగా తమిళ చిత్ర పరిశ్రమలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్నాడు. విజయ్ ఆంటోనీ కెరీర్ లో బిచ్చగాడు సినిమా చాలా స్పెషల్. ఈ మూవీని తెలుగులోకి డబ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాతోనే తెలుగు సినీప్రియులకు దగ్గరయ్యాడు విజయ్. డబ్బింగ్ చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎన్నో రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఇందులో సాట్నా టైటస్ హీరోయిన్‌గా నటించింది. మొదటి చిత్రంతోనే అందం, అభినయంతో కట్టిపడేసింది. ఈ సినిమాతో దక్షిణాదిలో చాలా ఫేమస్ అయిన సాట్నా.. ఆ తర్వాత యీథవన్, నీది నాదీ ఒకే కథ, తిట్టం పోట్టు తిరుదుర కూటం చిత్రాల్లో నటించి మెప్పించింది. కెరీర్ మంచి ఫాంలో ఉండగానే డిస్ట్రిబ్యూటర్‌ను ప్రేమించి పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమయ్యింది. 1991 నవంబర్ 28న కేరళలోని కొచ్చిలో జన్మించిన సాట్నా.. గ్రాడ్యుయేషన్ పూర్తికాగానే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. పిచ్చైక్కారన్ (తెలుగులో బిచ్చగాడు) సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమా హిట్ కావడంతో సాట్నాకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. కానీ కెరీర్ మంచి ఫాంలో ఉండగానే బిచ్చగాడు సినిమాను తమిళంలో డిస్ట్రిబ్యూట్ చేసిన డిస్ట్రిబ్యూటర్ కార్తీతో ఏర్పడిన పరిచయం కాస్త ప్రేమగా మారింది. కొన్నాళ్లకు వీరిద్దరు రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు. వీరి పెళ్లిపై అప్పట్లో ఆమె తల్లి పోలీసులను ఆశ్రయించింది. అప్పటికే ఒప్పుకున్న సినిమాలను వదిలేసి పూర్తిగా ఫ్యామిలీ లైఫ్ కు సిద్ధపడింది. ఈ దంపతులకు కిరణ్ కార్తిక్ అనే బాబు ఉన్నాడు. ప్రస్తుతం సాట్నా సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది.







## రాజమౌళి ప్రాజెక్టు షురూ

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ నేపథ్యంలో మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయినట్లు చెబుతూ.. ఒక వీడియోను విడుదల చేశాడు రాజమౌళి. ఈ వీడియోలో సింహాన్ని (మహేశ్ బాబుని) ఎటు వెళ్లకుండా బోన్‌లో లాక్ చేసినట్లు పాస్‌పోర్ట్ చూపిస్తున్న వీడియో విడుదల చేశారు. దీనికి 'క్యాప్చర్' అనే క్యాప్షన్ పెట్టారు. అయితే ఈ వీడియోతో తాజాగా ఈ మూవీ పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా ఫిక్స్ అయినట్లు తన పోస్ట్‌తో ఖరారు చేసింది. మరోవైపు ఈ వీడియోపై మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా స్పందించారు. మహేశ్ బాబు స్పందిస్తూ.. ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను పోకిరిలోని డైలాగ్‌ను కామెంట్ చేశారు. ప్రియాంకచోప్రా స్పందిస్తూ.. ఫైనల్లీ అంటూ రాసుకోచ్చింది. అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథతో వస్తుంది.



## ఎమర్జెన్సీ సినిమాకు బ్రిటన్ ఎంపీ మద్దతు

న్యూఢిల్లీ: బ్రిటన్‌లో ఎమర్జెన్సీ చిత్రం స్క్రీనింగ్‌ను కొందరు సిక్కులు అడ్డుకున్నారు. ఆ చిత్రం ప్రదర్శిస్తున్న థియేటర్ల వద్ద ఆందోళన నిర్వహించారు. దీంతో ఆ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను రద్దు చేశారు. దీన్ని బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్‌మాన్ ఖండించారు. భావ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదు అని ఆ కన్జర్వేటివ్ నేత యూకే పార్లమెంట్‌లో మాట్లాడారు. దానికి చెందిన వీడియోను కంగనా తన ట్విట్టర్‌లో పోస్టు చేసింది. తన చిత్రానికి బ్రిటన్ ఎంపీ మద్దతు పలికారని, కానీ భారతీయ రాజకీయవేత్తలు, ఫెమినిస్టులు మౌనంగా ఉన్నట్లు ఆమె ఆరోపించారు. ఎమర్జెన్సీ చిత్ర ప్రదర్శనను అడ్డుకున్న అంశంపై భారతీయ విదేశాంగ శాఖ.. బ్రిటన్‌తో చర్చించింది. విదేశాంగ శాఖ తమ అభ్యర్థనలను వెల్లడించింది. హారో వూ సినిమా హాల్‌లో ఎమర్జెన్సీ ఫిల్మ్ స్క్రీనింగ్‌ను కొందరు ప్రో ఖలిస్తానీయులు అడ్డుకున్నారు. సుమారు 40 నిమిషాల సినిమా ముగిసిన తర్వాత.. మాస్కులు ధరించిన ఖలిస్తానీ మద్దతుదారులు ఆ ఫిల్మ్ ప్రదర్శన నిలిపివేశారు. చిత్రాన్ని తిలకిస్తున్న ప్రేక్షకుల్ని బెదిరించి బయటకు పంపించారు. దీన్ని ఎంపీ బాబ్ బ్లాక్‌మాన్ తప్పుపట్టారు. ఫిల్మ్ స్క్రీనింగ్‌ను వ్యతిరేకిస్తూ నిరసన ప్రదర్శన చేపట్టవచ్చు కానీ, ప్రాథమిక హక్కు అయిన భావ స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com